



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 38 | మంగళవారం 1 జూలై 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



## ప్రధాని మోదీ
# విదేశీ పర్యటన..

- జులై 2 నుంచి 9 వరకు ప్రధాని మోదీ 8 రోజుల విదేశీ పర్యటన
- ఘనా, ట్రినిడాడ్, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శించనున్న ప్రధాని
- బ్రెజిల్‌లో జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ
- గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం
- దశాబ్దాల తర్వాత ఘనా, ట్రినిడాడ్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం

2లో



# శ్రీవారి దర్శనమే చివరి మజిలీ...

- మొక్కుబడి తీర్చుకొని ఇంటికి వస్తూ కానరాని లోకాలకు..
- కురబలకోట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం..
- లారీ టెంపో ట్రావలర్‌ను ఢీకొట్టి ముగ్గురు మృతి..
- మరో 12 మందికి తీవ్ర గాయాలు..
- ట్రావెలర్ డ్రైవర్ పరిస్థితి విషమం..
- ఆ మూడు కుటుంబాల్లో అలుముకున్న అంతులేని విషాదం...

**మదనపల్లె - సూర్య వాస్తవం, జూన్ 30:**

తెల్లవారకనే తెల్లారి పోయిన జీవితాలు.... వ్యవసాయం, కూలీ నాలీలతో కుటుంబాలను నెట్టుకు వస్తున్న వారి కుటుంబాలపై దేవుడు చిన్నచూపు చూశాడు. తమ పాద సన్నిధికి వచ్చారన్న కనికరం కూడా లేకుండా వారిని మృత్యువు రూపంలో కబళించి దైవ సన్నిధికి తీసుకున్నాడు. గుండెలను పిండేసే ఈ హృదయ విదారక సంఘటన అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని కురబలకోట మండలం, చెన్నామర్రి మిట్టపై జరిగింది. ముదివేడు సీఐ సత్యనారాయణ, మదనపల్లె డిఎస్పీ మహీంద్ర, బాధితుల కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం, బాగేపల్లి కు చెందిన ఆ మూడు కుటుంబాల్లోని వెంకన్న భక్తులు స్వామివారికి మొక్కుబడి చెల్లించాలన్న చిరకాల కోరికను నెరవేర్చు కోవడానికి సిద్ధమయ్యారు. నరసింహారెడ్డి కుటుంబీ కుల్లో నరసింహారెడ్డి (49), భార్య రూప (40), పిల్లలు ఆదర్శ (20), మేఘర్ష్ (17మృతి) లతో పాటు బాగేపల్లి కొత్త ఉడియంకు చెందిన శివప్ప కుటుంబంలో శివప్ప (45) సునందమ్మ (36), చైత్ర (20), చరణ్ (17మృతి) , అలాగే బాగేపల్లి కి చెందిన రామచంద్రప్ప కుటుంబంలో రామచంద్రప్ప (53), కళావతి(45), అశోక్ (30), దర్శన్ (19), హేమంత్ (13), శ్రావణి (24 మృతి) మొత్తం 14 మంది తిరుమల వెళ్లాలనుకుని ఒకే గ్రామం వారు, స్నేహితులు కావడంతో మూడు కుటుంబాల సభ్యులు అదే ఊరికి చెందిన టెంపో ట్రావెలర్ యజమాని మంజునాథ(48) ను మాట్లాడుకుని శనివారం తిరుమలకు బయల్దేరారు. రెండు రోజుల పాటు సరదాగా గడిపి, ఏడు కొండల వెంకటేశ్వరుని పాదాల చెంత ప్రణమిల్లారు. దర్శనం చేసుకుని, సోమావారం వేకువ జామున స్వగ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యంలోని కురబలకోట మండలం, చెన్నామర్రి మిట్ట వద్ద ఉదయం 6 గంటల సమయంలో కంటైనర్ లారీ వీరి టెంపో ట్రావెలర్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒక్కో కుటుంబంలో ఒక్కొక్కరు చొప్పున ముగ్గురు మృత్యువాత పడగా మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహణాల్లో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

- మిగతా 2లో..



## కర్ణాటకకు
# కొత్త ముఖ్యమంత్రి?

- సీఎం మార్పుపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- వదంతులను ఖండించకుండా.. నిర్ణయం అధిష్టానానిదేనన్న ఖర్గే
- త్వరలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అవకాశమని ఎమ్మెల్యేల ప్రకటనలు
- త్వరలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులంటూ సంకేతాలు
- సుర్జేవాలా బెంగళూరు పర్యటనతో ఊపందుకున్న ఊహాగానాలు

2లో

## అమరావతిలో క్వాంటమ్ పార్క్..
# టెక్ హబ్‌గా ఏపీ

- విజయవాడలో క్వాంటమ్ వ్యాలీపై జాతీయ స్థాయి వర్క్‌షాప్
- అమరావతిలో క్వాంటమ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటన
- ప్రభుత్వంతో చేతులు కలపనున్న టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ
- భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపు
- అధునాతన టెక్ కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న సీఎం



**విజయవాడ - సూర్య వాస్తవం, జూన్ 30**

రాజధాని అమరావతిని అధునాతన సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. భవిష్యత్ టెక్నాలజీగా భావిస్తున్న క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో అమరావతిలో క్వాంటమ్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభుత్వంతో కలిసి ఈ బృహత్తర ప్రాజెక్టులో పాలుపంచుకునేందుకు టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలు ముందుకు రావడం విశేషం. విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం 'క్వాంటమ్ వ్యాలీ' అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సదస్సులో

- మిగతా 2లో..



# పేలిన రియాక్టర్

- పాశమైలారం చిగాచి కెమికల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం
- 40 మందికిపైగా ఆచూకీ లభించని వైనం
- శిథిలాల తొలగింపులో జాప్యం..
- కార్మికుల వివరాలు చెప్పని కంపెనీ ప్రతినిధులు
- బాధిత కుటుంబాల ఆందోళన

9లో

# ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా అమరావతి
- 50కి పైగా యూనికార్న్‌ల అభివృద్ధి
- చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ
- అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్ షాప్‌లో మంత్రి లోకేశ్



**విజయవాడ - సూర్య వాస్తవం, జూన్ 30**

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ కు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు,

- మిగతా 2లో..



# మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

- జగన్, చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు
- చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీకి దాసోహమయ్యారన్న షర్మిల
- కాంగ్రెస్‌లోకి రావాలంటూ నేతలు, యువతకు సూచన
- రాహుల్ ప్రధాని అయితే విభజన హామీలు అమలవుతాయని వ్యాఖ్య

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ప్రధాని మోదీ విదేశీ పర్యటన..

(మొదటిపేజీ తరువాయి)

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, జూన్ 3

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జులై 2వ తేదీ నుంచి ఎనిమిది రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.

**దశాబ్దాల తర్వాత కీలక దేశాల్లో పర్యటన**

విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని మోదీ తన పర్యటనను జులై 2న ఆఫ్రికా దేశం ఘనాతో ప్రారంభిస్తారు. జులై 3 వరకు అక్కడే ఉంటారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. అనంతరం జులై 3, 4 తేదీల్లో కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

**అర్జెంటీనాతో వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు**

అక్కడి నుంచి ప్రధాని నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు వెళ్తారు. జులై 4, 5 తేదీల్లో ఆ దేశంలో పర్యటిస్తారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో మోదీ విస్తృతంగా చర్చిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలు దృష్టి సారిస్తారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

**బ్రిక్స్ సదస్సులో కీలకోపన్యాసం**

అర్జెంటీనా పర్యటన ముగిశాక, ప్రధాని మోదీ జులై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో పర్యటిస్తారు. రియో డి జనీరో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సదస్సులో ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సు వినియోగం, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో కూడా ద్వైపా క్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. చివరగా, జులై 9న నమీబియాకు చేరుకుని ఆ దేశంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రధాని నమీబియా పార్లమెంటులో ప్రసంగించే అవకాశం కూడా ఉందని సమాచారం.

## కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి?

**కర్ణాటక – సూర్య వాస్తవం, జూన్ 30**

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు మరింత ఊతమిచ్చాయి. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలను ఆయన ఖండించకపోవడం గమనార్హం. ఈ వ్యవహారానికి సంబంధించిన తుది నిర్ణయం పార్టీ అధిష్టానం చేతుల్లో ఉంటుందని స్పష్టం చేసి, ఉత్కంఠను మరింత పెంచారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రానున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా బెంగళూరు పర్యటన ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో, సోమవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఖర్గే సమాధానమిస్తూ, “అక్టోబర్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిని మారుస్తారని అంటున్నారు కదా?” అని అడగగా, “అది అధిష్టానం పరిధిలోని అంశం. అధిష్టానంలో ఏం జరుగుతుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. ఈ విషయాన్ని అధిష్టానానికే వదిలేశాం, తదుపరి చర్యలు తీసుకునే అధికారం వారికే ఉంది. ఎవరూ అనవసరంగా సమస్యలు సృష్టించకూడదు” అని ఖర్గే వ్యాఖ్యానించారు. మరోవైపు, డీకే శివకుమార్ వర్గానికి చెందిన నేతలు నాయకత్వ మార్పుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఎ. ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, “వచ్చే రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రావొచ్చు” అని అన్నారు. పార్టీ గెలుపు కోసం శివకుమార్ పడిన శ్రమ, ఆయన వ్యూహాలు అందరికీ తెలుసని, సరైన సమయంలో అధిష్టానం ఆయనకు అవకాశం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సెప్టెంబర్ తర్వాత రాష్ట్రంలో రాజకీయపరమైన కీలక మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నారని, దాని గురించే తాను మాట్లాడుతున్నానని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరహాలో రాష్ట్ర సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న కూడా ఇటీవల మాట్లాడుతూ, సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు ఉంటాయని సంకేతాలిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారని, తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారని ఎమ్మెల్యే హుస్సేన్ గుర్తుచేశారు. 2023 మే నెలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఘన విజయం సాధించినప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఆ సమయంలో, అధిష్టానం ఇరువురి మధ్య రాజీ కుదిర్చి, సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా, శివకుమార్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించింది. రెండున్నరేళ్ల తర్వాత శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేలా వీరి మధ్య ‘రొటేషనల్ సీఎం’ ఒప్పందం జరిగిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, పార్టీ దీనిని అధికారికంగా ఎప్పుడూ ధృవీకరించలేదు. తాజా పరిణామాలతో ఈ ఒప్పందం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఖర్గే వ్యాఖ్యలతో ఇప్పుడు అందరి దృష్టి కాంగ్రెస్ అధిష్టానం తీసుకోబోయే నిర్ణయంపై కేంద్రీకృతమై ఉంది.

# శ్రీవారి దర్శనమే చివరి మజిలీ

(మొదటిపేజీ తరువాయి)







ఆత్మీయులను కోల్పోవడంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది....

**కంటైనర్ ఢీకొట్టి మృత్యు ఒడిలోకి..**

కంటైనర్ దీకొట్టడంతో టెంపో ట్రావెలర్ నుజ్జునుజ్జయ్యింది. సంఘటనా స్థలంలోనే శ్రావణి, మేఘర్ష్, చరణ్ లు మృత్యువాత పడ్డారు. మిగతా వారంతా తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను 108లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో డ్రైవర్ మంజునాథ, నరసింహారెడ్డి, రూప, ఆదర్శ ల పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరుకు తరలించారు. తక్కిన వారందరికి మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్స అందిస్తున్నారు. నర్సింహారెడ్డి కుటుంబంలో మేఘర్ష్,, రామచంద్ర కుటుంబంలో శ్రావణి,, శివప్ప కుటుంబంలో చరణ్ మృత్యువాత పడడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కంటైనర్‌ను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ముగ్గురిని పొట్టన పెట్టుకున్న కంటైనర్ డ్రైవర్‌ను పట్టుకునే పనిలో ముదివేడు పోలీసులు నిమగ్నమయ్యారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి మహేంద్ర సిఐ సత్యనారాయణ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. లారీ డ్రైవర్ ని త్వరగా పట్టుకోవా లని రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కదిరి నుంచి, పుంగనూరు వరకు సీసీ కెమెరా లను పరిశీలించా లన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి పంచిన అనంతరం వార్డులో చికిత్స పొందు తున్న బాధితులను డిఎస్పిసిఎల్ పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సైతం ఆదేశించారు.



**మృతుల్లో ఇద్దరు ఇంటర్ విద్యార్థులు**

చనిపోయిన ముగ్గురిలో శ్రావణి కి వివాహం కాగా, మేఘర్ష్, చరణ్‌లు ఇటీవల పదో తరగతి పాసై ఇంటర్ ( పీయూసీ)లో చేరారు. ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెంద డంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

**ఫోన్‌లో పరామర్శించిన మంత్రి మండిపల్లి**

ప్రమాద విషయం తెలియగానే రాష్ట్ర యువజన క్రీడలు, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వెంటనే మదనపల్లె వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అదేశించారు.

**ఆస్పత్రి వద్ద మిన్నంటిన ఆర్తనాదాలు**

కర్ణాటక బాగేపల్లి వాసులు ఆంధ్రాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్న విషయం తెలుసుకున్న బంధువులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి వద్దకు చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. దేవుని వద్దకు వెళ్లి వస్తామని దేవుడు దగ్గరికి శాశ్వతంగా వెళ్లిపోతిరా నాయనా అంటూ గుండెల బాదుకోవడం సూపర్ నా హృదయాలను తీవ్రంగా కలచి వేసింది...

## ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్–2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఇవాళ ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్ లో రాబోయే సాంకేతిక విప్లవానికి సీఎం చంద్రబాబు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది.

**అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం**

అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది.

ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్యాంటమ్ సిస్టమ్–2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం.

ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్యాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్ కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది.

**చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ**

సీఎం సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్యాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్యాంటమ్‌కు చోటు దక్కేలా కృషిచేద్దాం.

**ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది**

సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారి చూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్యాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్యాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంవీ సతీశ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే మధుమూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోఠి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో క్వాంటమ్ పార్క్.. టెక్ హబ్‌గా ఏపీ

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వంతో చేతులు కలిపిన టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాను గతంలో సీఎంగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. “నేను తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టే సమయానికి ఐటీ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. అప్పట్లో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో సమావేశమై ఐటీ అభివృద్ధిపై చర్చించాను. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం” అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ హబ్‌గా ఎదుగుతుందని తాను ఆనాడే చెప్పానని అన్నారు. అమరావతిని కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. “రాజధాని ప్రాంతానికి ఇప్పటికే అనేక ఐటీ సంస్థలు తరలివస్తున్నాయి. ముఖ్యంగా క్వాంటమ్ టెక్నాలజీపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాం. యువత, నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్టప్ కంపెనీలను అమరావతికి రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం” అని ఆయన వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సాంకేతికతను ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగించుకుంటా మని చంద్రబాబు తెలిపారు.

## మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

- జగన్, చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు
- చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీకి దాసోహమయ్యారన్న షర్మిల
- కాంగ్రెస్‌లోకి రావాలంటూ నేతలు, యువతకు సూచన
- రాహుల్ ప్రధాని అయితే విభజన హామీలు అమలవుతాయని వ్యాఖ్య

**అమరావతి– సూర్య వాస్తవం, జూన్ 3**

ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. “కేంద్రంలో మోదీ అధికారంలో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు” అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏవీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. “రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం” అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ

- ఫెమా కేసులో ఈడీ విధించిన జరిమానాపై పిటిషన్
- రూ.10.65 కోట్ల ఫైన్‌ను బీసీసీఐ చెల్లించాలని అభ్యర్థన
- లలిత్ మోదీ పిటిషన్‌ను కొట్టివేసిన అత్యున్నత న్యాయస్థానం
- ఇప్పటికే బాంబే హైకోర్టులోనూ ఎదురైన భంగపాటు
- చట్ట ప్రకారం తనను తాను రక్షించుకోవచ్చన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, జూన్ 30**

ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో భారీ షాక్ తగిలింది. ఫెమా (విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం) నిబంధనల ఉల్లంఘన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనకు విధించిన జరిమానాను బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. దీంతో ఆ జరిమానా భారం లలిత్ మోదీపైనే పడింది.

**అసలేం జరిగింది?**

ఐపీఎల్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో ఫెమా నిబంధనలను ఉల్లంఘించారన్న ఆరోపణలపై లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా విధించింది. అయితే, ఈ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని కోరుతూ ఆయన గతేడాది డిసెంబర్‌లో మొదట బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తాను ఐపీఎల్ పాలకమండలికి ఛైర్మన్‌గా అధికారిక హోదాలో ఉన్నప్పుడు ఈ వ్యవహారం జరిగిందని, బీసీసీఐ నిబంధనల ప్రకారం సంస్థ ప్రతినిధులు ఎదుర్కొనే చట్టపరమైన ఖర్చులను సంస్థే భరించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన వాదనలను బాంబే హైకోర్టు అంగీకరించలేదు. పిటిషన్‌లో పసలేదంటూ కొట్టివేయడమే కాకుండా, లలిత్ మోదీకి అదనంగా రూ.లక్ష జరిమానా కూడా విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. బాంబే హైకోర్టు తీర్పును సమర్థించింది. బీసీసీఐ జరిమానా చెల్లించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అయితే, చట్ట ప్రకారం ఈ కేసులో తనను తాను రక్షించుకునేందుకు లలిత్ మోదీకి పూర్తి హక్కు ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఐపీఎల్‌కు సారథ్యం వహించిన సమయంలో కోట్ల రూపాయల మేర ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే తీవ్ర ఆరోపణలతో లలిత్ మోదీ 2010లో దేశం విడిచి లండన్‌కు పారిపోయారు. అప్పటి నుంచి ఆయన అక్కడే తలదాచుకుంటుండగా, ఆయన్ను భారత్‌కు రప్పించేందుకు అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. తాజా తీర్పుతో ఆయనకు న్యాయపరంగా మరో ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

# సంపాదకీయం

## తమిళనాట
## కమలం ప్లాన్ పనిచేసేనా



తమిళనాడు రాజకీయ రంగస్థలం నటులతో కిటకిటలాడుతున్నది. తెలుగు రాజకీయాల మీద సినీ నటుల ప్రభావమూ, పెత్తనమూ మొదలయింది 1982లో మహానటుడు ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టాకనే అయినా తమిళనాడులో మాత్రం రాజకీయాలను సినిమావాళ్ళు శాసించడం నేడు కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి అయిదవ ముఖ్యమంత్రిగా, తమిళనాడు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన తమిళుల ఆరాధ్య నాయకుడు అన్నాదురై మొదలుకొని నేడు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న డిఎంకె ఉప ముఖ్య మంత్రి ఉదయనిధి వరకూ అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న సినిమావాళ్ళు ఎందరో. ఉదయనిధి స్టాలిన్ ఇప్పటివరకు అనేక సినిమాల్లో నటించి, నిర్మించారు. తమిళనాడు వెలుపల చాలామందికి తెలియకపోయినా, ఆయన తండ్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా యువకుడుగా ఉన్నప్పుడు కొన్ని సినిమాల్లో నటించారు.భారత సినీ పరిశ్రమలో అత్యుత్తమ నటుల్లో ఒకరిగా పేరుపొందిన కమల్ హాసన్ నటుడిగా కొనసాగుతూనే ఎం.ఎన్.ఎమ్ (మక్కల్ నీది మయ్యమ్) పేరిట పార్టీ పెట్టి, రాజకీయాల్లో తన ఉనికిని కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల రాజ్యసభకు నామినేట్ కూడా అయ్యారు. ప్రస్తుత తరం మాస్ హీరోల్లో ఒకరైన నటుడు విజయ్ జోసఫ్, ఇండస్ట్రీలో తనకు ముందున్నవారిని అనుసరిస్తూ తన రాజకీయ పార్టీ టివికె (తమిళగ వెట్రి కజగం)ని స్థాపించారు. వీరంతా వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ప్రారంభంలోనే చెప్పుకున్నట్టు తమిళ సినిమా, రాజకీయాలు విడదీయలేనివి. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి తమిళనాడు ముఖ్యమంత్రుల్లో ఎక్కువమంది రాజకీయ నేపథ్యం కంటే సినిమారంగం నుండి వచ్చినవారే ఎక్కువ.ఇప్పుడు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక ప్రముఖ నటుడు ఈ జాబితాలో చేరారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, బిజెపి, దాని మిత్రపక్షాల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. సరదాగా చెప్పాలంటే, బిజెపికి ఇప్పుడు ఇతర పార్టీలలోని స్టార్‌లను ఎదుర్కొనే 'స్టార్' క్యాంపెయినర్ దొరికాడు.గత కొన్ని సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ హిందూత్వ భావజాలానికి ప్రతినిధిగా మారిపోయారు. ఆలయాల పరిపాలన, ధర్మాదాయ శాఖల విధానాల్లో మార్పుల కోసం కృషి చేస్తూ, హిందూ మతానికి సంబంధించిన అంశాలపై బలంగా అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇటీవలికాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కంటే తమిళనాడులోనే ఎక్కువ రాజకీయాలు చేస్తున్నట్టున్నారు. తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఆయన ఎప్పుడైనా మాట్లాడాల్సివస్తే మరో 20 సంవత్సరాలపాటు కూటమి అధికారంలో ఉంటుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉంటారని, అందుకు ఆయనే సమర్థుడని ప్రకటిస్తుంటారు.తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడంకోసం ఆయన పడుతున్న తపన అందరూ చూస్తున్నారు'మురుగ భక్తర్గళ్ మానాడు' అనే ఒక ఆధ్యాత్మిక సమ్మేళనానికి అతిథిగా హాజరయ్యారు. సభకు హిందూ ధార్మిక గురువులు, భారతీయ జనతా పార్టీ నాయకులతోపాటు జనం కూడా పెద్ద సంఖ్యలోనే హాజరయ్యారు.భగత్ సింగ్ భక్తుడిగా, చేగువేరా శిష్యుడిగా మొదలయిన పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం ఎన్నికల్లో కమ్యూనిస్టులతో చెట్టపట్టాలు వేసుకొని తిరిగిన తరువాత హఠాత్తుగా సనాతన హిందూమార్గం పట్టింది. భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా పనిచేసే ఒక మత సంస్థ ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో పవన్ కళ్యాణ్ ప్రసంగం అంతా ఒక నికార్సైన సనాతన హిందూవాదిగానే సాగింది.తమిళనాడులో 2026 ఏప్రిల్ లో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి వచ్చినవి ప్రధానపక్షాలైన డిఎంకె లేదా ఎఐఎడిఎంకె మాత్రమే. అయితే ఒక విశేషం ఏమిటంటే ఈ రెండు పార్టీలుప్రతిసారి అక్కడ అధికారంలోకి వచ్చింది ఇతర పార్టీలతో కలిసి కూటమిగానే. ఒంటరిగా ఎప్పుడూ పోటీ చేసి గెలిచింది లేదు. ఎఐఎడిఎంకె మాత్రం ఒక్కసారి ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చినట్టుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ లేదా భారతీయ జనతా పార్టీ.. ఈ రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు ఏదో ఒక పార్టీతో కలిసి కూటమిలో కొనసాగుతూ ఉంటాయి..భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో కర్ణాటక తప్ప ఇటీవలి దాకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో గానీ ఎప్పుడూ అధికారంలోకి వచ్చింది లేదు. తమిళనాడులోని ఇతర రాష్ట్రాల స్టార్ క్యాంపెయినర్‌లతో పోల్చితే, పవన్ కళ్యాణ్‌కు తమిళ భాషతో పరిచయం ఉండటం అదనంగా కలిసొచ్చే అంశం.ఇటీవల పవన్ కళ్యాణ్ మధురైలో హాజరయిన మురుగ భక్తుల మహాసభ.. ఆయన తమిళనాడు పర్యటనలలో మొదటిదేమీ కాదు. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా పవన్ కళ్యాణ్ తిరుపతిలో సభ పెట్టి తీవ్రమైన విమర్శలు చేశారు. ఉదయనిధి పేరు ప్రత్యక్షంగా ప్రస్తావించకపోయినా సనాతన ధర్మాన్ని ఎవరూ నిర్మూలించలేరు అని కౌంటర్ ఇచ్చారు.ఈ సంవత్సరం మొదట్లో పవన్ కళ్యాణ్ తమిళనాడు, కేరళలలో పలు ఆలయాలను సందర్శిస్తూ 'సనాతన ధర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకబోర్డు కావాలి' అంటూ ప్రచారం చేశారు. ఈ పర్యటనకు 'సనాతన ధర్మ యాత్ర' అని పేరు కూడా పెట్టారు. ఆయన్ని కాషాయ వస్త్రధారణలో జనం ఈ రెండు రాష్ట్రాల్లో ప్రతి చోటా చూశారు. బిజెపి ప్రభావం తక్కువగా ఉన్న ఈ రాష్ట్రాల్లో అడుగు పెట్టేందుకు ఇది ఆయన చేసిన ప్రయత్నంగా భావించాలి . ప్రముఖ విశ్లేషకుడు, 'తుగ్లక్' తమిళ పత్రిక సంపాదకుడు ఎస్. గురుమూర్తి ఒక టివి ఇంటర్వ్యూలో చెప్పినట్టు పవన్ తమిళనాడులో అత్యధికంగా ఉన్న తెలుగు జనాభాను బిజెపి వైపు ఆకర్షించడానికి తన సందేశాన్ని బలంగా వినిపించగలడేమో చూడాలి.మధురై పర్యటనలో ఆయన తన మతపరమైన విశ్వాసాలపై, తమిళనాడుతో ఉన్న అనుబంధంపై ప్రసంగించారు.

తన చిన్నతనంలో శబరిమల వెళ్లిన విషయాన్ని, నుదిటిపై విభూతి రాసుకుని స్కూలుకు వెళ్లిన విషయాలను చెప్పారు. తమిళనాడు సంస్కృతిపై తనకున్న గౌరవాన్ని వ్యక్తం చేశారు. మధురై ఆలయాన్ని 14వ శతాబ్దంలో మాలిక్ కఫూర్ ఎలా ధ్వంసం చేశాడో, తరువాత విజయనగర సామ్రాజ్యంలో ఒక రాజు ఆ ఆలయాన్ని తిరిగి ఎలా ప్రారంభించాడో చెప్పారు. ఆయన ప్రసంగం ద్వారా హిందూ అస్తిత్వాన్ని, సంస్కృతిని రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. పవన్ కళ్యాణ్ చేసిన ఈ ప్రసంగం బిజెపికి అనుకూలంగా ఓటర్లను ఆకర్షించడానికి జరిగిన ప్రయత్నంగా చెప్పవచ్చు. ఆయనతో ఇతర బిజెపి నాయకులు వేదికపై ఉన్నారు. తమిళనాడు ద్రవిడ రాజకీయాల చుట్టూ తిరుగుతుందన్న విషయం పరిగణనలోకి తీసుకుంటే, బిజెపి లేదా ఆ పార్టీ తరఫున పవన్ కళ్యాణ్ అనుసరిస్తున్న కొత్త వ్యూహాన్ని తమిళ ఓటర్లు ఎలా స్వీకరిస్తారో చెప్పడం కష్టం.అయితే, ఆయన ప్రసంగానికి ప్రతికూలంగా వచ్చిన విమర్శలు కూడా తక్కువేమీ కాదు. 'బాహుబలి' చిత్రంలో కట్టప్ప పాత్రతో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సీనియర్ నటుడు సత్యరాజ్, మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడవద్దని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్‌ను, బిజెపిని ఉద్దేశించినవే. సత్యరాజ్ డిఎంకె శిబిరానికి చెందినవాడు. ఆయన కుమార్తె ఇటీవలే డిఎంకెలో చేరారు. ఇదిలా ఉంటే ప్రముఖ నటుడు, యాక్టివిస్ట్ ప్రకాశ్ రాజ్ ఒక ఇంటర్వ్యూలో పవన్‌ను బిజెపి వాడుకుని వదిలేస్తుందన్న అర్థం వచ్చేట్టు మాట్లాడారు. 'ముంబయి లోకల్ రైల్లో ప్రయాణికుడు ఎక్కాల్సిన పని లేదు. రద్దీలో జనం తోసేస్తే రైల్లో పడతాడు, తరువాత వాళ్ళే బయటికి కూడా తోసేస్తారు' అంటూ, పవన్ విషయంలో బిజెపి చేసేది అదేనన్నారు. ఇందులో ఎవరు ఎవరిని వాడుకుంటున్నారో చూడాలి. ఇంతకుముందే చెప్పుకున్నట్టు బిజెపి పవన్ కళ్యాణ్‌తో చేసిన ఈ ప్రయోగం ఫలితం ఎలా ఉంటుందో చెప్పలేం కానీ, ఇది దక్షిణాది రాష్ట్రాల్లో పెద్దయెత్తున చర్చకు మాత్రం తెరలేపింది.బిజెపికి ఇటు తెలంగాణలోనూ అధికారంమీద ఆశలు పెరుగుతున్నాయి. జులై ఒకటిన రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించే ఏర్పాట్లలో ఉన్నది. ఏడాది క్రితమే కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది లోకసభ స్థానాలు గెలుచుకుని, అందులో ఇద్దరిని కేంద్ర మంత్రులుగా నియమించుకుని అధికారంకోసం విశ్వప్రయత్నాలు చెయ్యడానికి సిద్ధం అవుతున్నది. అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలను ఎదుర్కొని అధికారం సాధించడం అంత సులభమయిన విషయం కాదు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా కూటమి కట్టే అవకాశం తెలంగాణలో తక్కువ. కాంగ్రెస్ ఎలాగూ కలిసిరాదు. బిఆర్ ఎస్‌తో పొత్తు ఉంటుందన్న ప్రచారం ఎంతవరకు నిజమో ఇప్పుడే తెలియదు. ఏదిఏమైనా కర్నాటకలో పూర్వ వైభవం తిరిగి సాధించి, మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వెయ్యాలన్న బృహత్ ప్రణాళికలు బిజెపికి ఉన్నట్టే అర్థం అవుతున్నది.


# నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

## - నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బీసీ రాయ్
## - వైద్యులందరికీ జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు




వైద్యో నారాయణో హరి అన్న నానుడి నిజం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరం తర సేవలకు ఈ మాత్రం గుర్తింపు చాల దేమా! ప్రతి వృత్తీ దేనికదే సాటి అయిన ప్పటికీ వైద్య వృత్తి వాటికి భిన్నమైనది. మృత్యువు చివర అంచుల దాకా వెళ్లిన నిరంతర వారికి ప్రాణం పొసే శక్తి ఈ వృత్తికి ఉంటుంది. అందుకే వైద్య వృత్తి పవిత్రమైనది. మన దేశంలో ప్రతియేటా జూలై 1న నేషనల్ డాక్టర్స్ డే ని జరుపుకుంటున్నాం. ప్రముఖ వైద్యు డు డా. బీసీ రాయ్ గౌరవవార్థం ఈ రోజు న నిర్ణయించారు. ఈయన 1882 జూలై 01 న జన్మిం చారు. మన దేశంలొ వైద్య రంగా నికి ఎనలేని సేవలందించిన బీసీ రాయ్ గౌర వర్థాం ఆయన జన్మ దినాన్ని డాక్టర్స్ డే పాటిస్తున్నారు. డాక్టర్ బీసీ రాయ్ పుట్టినరోజు ..మరణించిన రోజు ఒక్క రోజు .. జూలై ఒకటో తేదీ కావడం విశేషం. ఆయన 1962 జూలై ఒకటో తేదీన పొయాడు .డాక్టర్స్ బి.సి. రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లాలోని బకిమ్ లో జన్మించారు. ఈయన పూర్తిపేరు బిధాన చంద్ర రాయ్.తండ్రి ప్రకాశ్ చంద్ర ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్. బీసీ రాయ్ తోబుట్టువులు ఐదుగురు తన 14 వ యేట తల్లిని కొల్పో యారు. అవివాహితుడైన బీసీ రాయ్ తన ఆస్తు లతో పాట్నాలో ఓ ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు అంకితం చేశారు. బీసీ రాయ్ 1909-11 మధ్య కాలంలో ఇంగ్లండ్ లోని సెంట్ బర్త్ లో ఎమ్మార్సీపీ, ఎఫ్ ఆర్సీఎస్ డిగ్రీలు పొందడానికి చదువు కొన సాగించి 1911లో స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కోలోకతా మెడికల్‌లో కొంతకాలం అధ్యా పకుడిగా పనిచేశారు. ఈయన జాదవ్‌పూర్ టీబీ హాస్పిటల్ , ఆర్జీ ఖార్ మెడికల్ కాలజీ ,కమలా నెహ్రూ హాస్పిటల్ ,విక్టోరియా ఇన్‌స్టిట్యూట్ , చిత్త రంజన్ క్యాన్సర్ హాస్పిటల్ మొదలైన సంస్థలు నెలకొల్పాడు. 1926లో ప్రత్యేకంగా మహిళల కోసం, పిల్లల చిత్తరంజన్ సేవా సదన్ అనే వైద్య శాలను ఏర్పాటు చేశారు. మహిళలకు నర్సింగ్ శిక్షణ కోసం ఒక శిక్షణా సంస్థమా ఏర్పాటు చేశాడు.1925లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. బారక్ పూర్ అసెంబ్లీ నియెజక వర్గం నుంచి పోటీ చేసి గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్‌గా పేరొందిన సురేంద్ర నాథ్ బెనర్జీని ఓడించారు. 1922-28 మధ్య కాలం కోల్‌కతా మెడికల్ జర్నల్‌కు సంపాద కత్వ బాధ్యతలు నిర్వర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియామకమయ్యారు. 1993 లో కోల్‌కత్తా నగర మేయర్‌గా ఎన్నికయ్యారు. 1942 లొ కొల్‌కత్తా విశ్వ విద్యాయానికి వైస్ చాన్సలర్‌గా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా నియమింపబడ్డారు. విద్యా, వైద్య రంగాల్లో ఈయన సేవలకు 1944లో గౌరవ డాక్టకేట్‌కు ప్రదానం చేశారు. 1948 జన వరి 13న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. 1961లో ఫిబ్రవరి 4న ఈయన భారత రత్న వరిం చింది. వీరి జయంతి రోజైన జూలై ఒక టినే వర్థంతి కూడా కావడమే విశేషం. ఈయన స్మారకార్థం ప్రతీ ఏడూ జూలై ఒకటన తేదీన వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం 1962లో ప్రకటించింది .వివిధ రంగా ల్లో సేవలు అందించిన వారికి 1976 నుంచి డాక్టర్ బీసీ రాయ్ పేరిట అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బీసీ రాయ్.

# నారాయణస్వామి సన్యాసమేనా



**తిరుపతి - సూర్యవాస్తవం**

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నారాయణ స్వామి యాక్టివ్‌గా ఉన్నారు. మంత్రిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అయితే ఎక్సైజ్ శాఖ మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మద్యం స్కామ్ కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఆయన పత్తా లేకుండా పోయారు. అసలు పార్టీలో ఆయన ఉన్నారా? లేదా? అన్న అనుమానం కలుగుతుంది. నారాయణస్వామి మంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో పాటు లోకేశ్ మిగిలిన కీలక నేతలందరిపై విమర్శలు చేస్తూ వచ్చే వారు. జగన్ మంత్రివర్గంలో నారాయణస్వామి ఐదేళ్ల పాటు కొనసాగడానికి వెనక కూడా ఆయన సామాజికవర్గంతో పాటు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సన్నిహితుడిగా ఉండటమే కారణం... కళత్తూరు నారాయణ స్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయాల్లోకి వచ్చార. 1994, 1999లో సత్యవేడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2004లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన 2009లో సత్యవేడు నియో జకవర్గం నుండి ఓడిపోయారు.. 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వై.ఎస్. జగన్ మంత్రివర్గంలో 2019 జూన్ 8న ఉప ముఖ్యమంత్రిగా, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఐదేళ్ల పాటు ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించారంటే జగన్ ఆయనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది. నాడు చంద్రబాబుపై విరుచుకు పడిన నారాయణస్వామి గత ఏడాది నుంచి పత్తా లేకుండా పోయారు. తాజాగా తిరుపతిలో జరిగిన వైసీపీ కార్యక్రమంలో కనిపించారు. కానీ పెద్దగా యాక్టివ్ గా లేరు అయితే 2024 ఎన్నికల్లో నారాయణస్వామికి చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేయాలని పార్టీ నాయకత్వం కోరినప్పటికీ అందుకు ఆయన అంగీకరించలేదు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఆయన కుమార్తెకు టిక్కెట్ ఇచ్చారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ నేతలు నారాయణస్వామికి టిక్కెట్ ఇవ్వవద్దంటూ గట్టిగా పట్టు బట్టడంతో జగన్ ఆయనను పక్కన పెట్టారు. అయినా కుమార్తెకు టిక్కెట్ ఇవ్వడంతో కొంత శాంతించిన నారాయణస్వామి ఆమె గెలుపు కోసం పనిచేసినాఫలితం లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని విజయం వరించింది. లిక్కర్ స్కాం పై విచారణ జరుగుతున్న సమయంలో... అయితే ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై విచారణ జరుగుతున్న సందర్భంగా నారాయణస్వామి మౌనంగా ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే నారాయణస్వామి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అమెరికాలో ఉంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లి వచ్చారని, నియోజకవర్గం క్యాడర్ కు కూడా దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ విచారణ జరుగుతున్న సమయంలో ఐదేళ్ల పాటు ఆ శాఖకు మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మౌనం ఇప్పుడు అధికార పార్టీకి వరంగా మారింది. అయితే ఇక నారాయణ స్వామి రాజకీయాల నుంచితప్పుకునే ఛాన్స ఉందంటున్నారు. రాజకీయ సన్యాసం వైపు స్వామి అడుగులు వేస్తున్నారన్న టాక్ బలంగా వినిపిస్తుంది.

# ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ ఎవరు..?

## - మళ్లీ ఆమెకే పగ్గాలు



**విజయవాడ - సూర్యవాస్తవం**

ఏకంగా 14 రాష్ట్రాలకు బీజేపీ కొత్త అధ్యక్షులను ఎన్నుకునేందుకు అంతా సిద్ధమైంది. అందులో భాగంగా జూలై 1న ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక కూడా జరగనుంది. ఈ సారి రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి రేసులో పలువురు ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పీవీ మాధవ్, యువనేతగా పేరు తెచ్చుకున్న విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ తరఫున పోరాటాల్లో గుర్తింపు తెచ్చుకున్న జయప్రకాశ్ నారాయణ్ వంటి నేతల పేర్లు అధ్యక్ష రేసులో వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురంధేశ్వరికి మరోసారి అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన కూడా పార్టీ అధిష్టానంలో చర్చకు వచ్చిందట. ఆమె పదవీకాలంలో పార్టీ ఓటు బ్యాంక్ క్రమంగా పెరిగిందన్న వాదన ఉంది.అధ్యక్ష ఎన్నిక కేవలం ఒక నాయకుడి ఎంపికకే పరిమితం కాదు. దీని వెనుక పార్టీ వ్యూహాత్మకంగా సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వేరువేరు సామాజిక వర్గాల ప్రాతినిధ్యం బలోపేతం చేసేందుకు బీజేపీ శ్రద్ధ చూపుతోంది. కాపు, వెలమ, బీసీ, రెడ్డి, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన నేతల పరస్పర మద్దతు వంటి అంశాలపై కేంద్ర నాయకత్వం లోతుగా విశ్లేషిస్తోంది. రాష్ట్రంలో పార్టీ స్థిరత్వానికి, బలోపేతం దిశగా అధ్యక్ష ఎంపిక కీలకంగా మారింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, ఆపై జరిగే 2029 అసెంబ్లీ ఎన్నికల దిశగా పార్టీని నడిపించే నేతను ప్రెసిడెంట్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది.దగ్గుబాటి పురంధేశ్వరినే తిరిగి కొనసాగిస్తారని అంటున్నారు. ఆమె 2023 జూలైలో బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ నియమావళి ప్రకారం రెండేళ్ల పాటు అధ్యక్ష పదవిలో ఉంటారు. అయితే మరో రెండేళ్ళ పాటు కూడా వారికి ఛాన్స్ వరుసగా ఇవ్వొచ్చు. అలా పురంధేశ్వరినే మళ్ళీ ప్రెసిడెంట్ చేయాలని పార్టీ కేంద్ర నాయకత్వం ఆసక్తిగా ఉందని అంటున్నారు. పురంధేశ్వరి 2023లో బాధ్యతలు స్వీకరించాక గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ ఏకంగా ఎనిమిది ఎమ్మెల్యేలు, మూడు ఎంపీ సీట్లు గెలిచింది. ఇక ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో వచ్చింది. దాంతో ఇద్దరు ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్ళారు. పురంధేశ్వరి బలమైన సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకులు కావడంతో పాటు నాన్ కాంట్రవర్సీ లీడర్. ఇక కేంద్రమంత్రిగా పనిచేసిన పురందేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె. ఆ ఇమేజ్ కూడా ఆమెకు ఉంది. ఏపీలో కూటమి పార్టీల మధ్య మంచి సయోధ్య ఉంది. దానిని అలా కొనసాగించేలా ఆమె చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆమె కంటే బెటర్ ఆప్షన్ ఎవరున్నారన్న చర్చ కూడా ఉంది.వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. దాంతో పొత్తుల వంటి వాటి విషయంలో టీడీపీతో కోఆర్డినేట్ చేసుకోవాలంటే ఆమె అధ్యక్షురాలిగా ఉండటమే బెటర్ అని ఆలోచిస్తున్నారు. ఆమెను కాదని ఎవరిని తెచ్చినా మళ్లీ కొత్తగా ఉంటుందని పైగా టీడీపీతో కలసి పనిచేసే విషయంలో ఎలా ఉంటుందో అన్న చర్చ కూడా ఉంది. ఇక ఏపీలోని కూటమి పార్టీలు కూడా ఆమె అధ్యక్షురాలిగా ఉండటం పట్ల సంతృప్తిగానే ఉన్నాయంటున్నాయి. ఇలా అనేక రకాలైన ఈక్వేషన్స్‌తో ఆమెకే మళ్లీ ఛాన్స్ దక్కొచ్చన్న టాక్ వినిపిస్తోంది. మళ్లీ చిన్నమ్మకే అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తారా..కొత్త నేతకు అవకాశం ఇస్తారా అనేది చూడాలి.

## రాష్ట్ర మహాసభకు తరలిరండి

**- రాష్ట్ర కార్యదర్శి నాగరాజు**




**రాప్తాడు - సూర్య వాస్తవం జూన్ 30:** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో బీఎస్పీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ విజయవాడ బందరు రోడ్డులోని రాఘవయ్య భవన్‌లో జులై 6 న బీఎస్పీ రాష్ట్ర మహాసభను నిర్వహిస్తున్నాము అని తెలియజేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోఆర్డినేటర్ మాజీ ఎంపీ రాజారాం, బిఎస్పీ సీనియర్ నాయకులు అతుల్ సింగ్ హాజరవుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాసాని నాగరాజు, ప్రధాన కార్యదర్శి అంకే కుల్లాయప్ప, కోశాధికారి నాగమ్మ, జిల్లా కార్యదర్శి గండికోట నాగ సుబ్బరాయుడు, హరిప్రసాద్, జి.రామాంజనేయులు, శ్రీనివాసులు, కొండయ్య, నాగరత్నమ్మ, రాఘవేంద్రమ్మ, మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజీనల్ వ్యాధులపై ఇంటింటికి అవగాహన



**గుత్తి - సూర్య వాస్తవం జూన్ 30:** గుత్తి మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులను అరికట్టుటకు అతి సార వ్యాధి ప్రబల కుండా తీసుకో వలసిన జాగ్రత్తలపై సచి వాలయ హెల్త్ సెక్రెటరీలు, ఆశావర్కర్ల ద్వా రా అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా 12 వ వార్డు సచి వాలయం బి.సి కాలనీలో మొదలెట్టిన కార్యక్రమంలో ఇంటింటికి అవగాహన కార్యక్రమాలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ప్రకటన ద్వారా తెలియజేస్తూ గుత్తి మున్సిపాలి టీ అన్ని సచివాలయ పరిధిలలో 25 వార్డుల సచివాలయ హెల్త్ సె క్రెటరీలు, ఆశా వర్కర్ల ద్వారా అతిసార వ్యాధి ప్రబలకుండా నివారణ చర్యలుగా ప్రతి ఇంటికి ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయాల ద్వారా ఆందజేసే ఓ.ఆర్. యస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ ప్రస్తుత పరిస్థితులలో అతిసారవ్యాధి నివారణకు చేపట్టవలసిన జాగ్రత్తలుగా నీళ్లను వేడిచేసి త్రాగాలి, చేతులను తరుచూ పరిశుభ్ర పరచుకోవాలి, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వేడి పదార్థాలను భుజించాలి, టిఫిన్ సెంటర్లు హెూటల్స్ వారు ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య సూత్రాలను పాటించాలని కమీషనర్ బి.జబ్బార్‌మియా ఈ ప్రకటన ద్వారా తెలియ జేశారు.

## గుంతకల్‌లో వైసీపీ విస్తృత సమావేశం



**గుత్తి - సూర్య వాస్తవం జూన్ 30:** గుత్తి మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ సమన్వయకర్త వై.వెంకట్రామ రెడ్డి ఆధ్వర్యంలో జులై 1 తారీకు మంగళవారం ఉదయం 10 గంటలకు పీఎంఆర్ కన్వెన్షన్ హాల్ కొనకొండ్ల రోడ్డు ఆర్టీసీ డిపో దగ్గర గుంత కల్ పట్టణంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సతీష్‌రెడ్డి, అనంతపురం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరాంరెడ్డి ముఖ్యనాయకులు హాజరవుతున్నారు. కావున ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్‌పీరా, మాజీ ఎంపిపి కోన మురళీధర్ రెడ్డి, గుత్తి మండల మాజీ కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్, గుత్తి పట్టణ వైస్ ప్రెసిడెంట్ ఎం.రంగస్వామి, కౌన్సిలర్ నజీర్, వరద, వాల్మీకి శివ, తురకపల్లి మాజీ సర్పంచ్ నాగరాజు, ఎర్రగుడి విశ్వనాథ్ రెడ్డి, అరటి పండ్ల చంద్ర, పోలీస్ అబ్దుల్, నాగ రాజు తదితర వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ చైర్‌పర్సన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపీటీసీలు, వార్డ్ ఇన్‌చార్జులు, పట్టణ, మండల నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ హాజరై తమ బాధ్యతను నిర్వర్తించాలని నేతలు పిలుపునిచ్చారు.

## స్త్రీ శక్తి యాప్‌పై అవగాహన



**కదిరి - సూర్య వాస్తవం జూన్ 30:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల మాన, ప్రాణాల దృశ్య వారి రక్షణ కొరకై ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్త్రీశక్తి యాప్‌పై కదిరి డి.ఎస్.పి యువ నారాయణ స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్, ఆరవ వార్డు ఎస్సీ హాస్టల్‌లో శక్తియాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ మహిళలు కష్ట సమయాల్లో ఇంటి నుండి దూరంగా కానీ, ఒంటరిగా కానీ, అపాయ పరిస్థితులలో తనను తాను రక్షించు కునేందుకు శక్తి యాప్ ఆయుధంలా ఉపయోగపడుతుందని తెలియజేశారు, మహిళలకు అపాయ పరిస్థితుల్లో సెల్ ఫోన్ మీట నొక్కితే పోలీసు వ్యవస్థ తక్షణమే స్పందించి, అపాయాల నుండి గట్టెక్కించే విధంగా పోలీసులు చర్య తీసుకుంటూ వారిని రక్షిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినీలు అవగాహన పెంచుకునే విధంగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి, 6 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూని వాండ్ల చైతన్య, సీనియర్ టిడిపి నాయకులు బండల నాయుడు, బూత్ కన్వీనర్లు మాబు, శేషాద్రి, చల్లా శ్రీనివాసులు, నౌషాద్, అజంతుల్లా, సురేంద్ర, తిరుపాల్, గంగులప్ప, హరీష్ కుమార్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు

## పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలించి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 30:** వివిధ శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు పిజిఆర్ ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించాలని జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లకు తెలియజేయడం జరిగిందని, క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీలను వ్యక్తిగతంగా తనిఖీ చేయని వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రతివారం జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఒక పిజిఆర్ఎస్ అర్జీని వ్యక్తిగతంగా వెళ్లి ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. ఎస్డీసీలు, ఆర్డీవోలు రోజు ఏం చేస్తున్నారు అనే వివరాలను వాట్సాప్ ద్వారా తెలియజేయా లన్నారు. ఆయా శాఖల హెచ్వోడీలు వారి శాఖల పరిధిలో అర్జీలను తనిఖీ చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీతో పాటు ఎంక్వైయిరీ రిపోర్ట్, ఎండార్స్మెంట్, గ్రీవెన్స్ వివరాలు అందజేయాలన్నారు. ప్రతి నెల మొదటి వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాగా పని చేసిన అధికారులను అభినందించాలన్నారు. అర్జీదారులకు అందించే ఎండార్స్మెంట్‌లో తేదీతో సహా వివరాలు ఉండాలని, అర్జీదారుల వాట్సప్ కు ఎండార్స్మెంట్ వెళ్లాలని, ఈ విషయమై కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి యాదృచ్ఛికంగా ఫోన్‌చేసి తనిఖీ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఐడి కార్డులు ధరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని విమర్శించే హక్కు వైసీపీకి లేదు




**గుత్తి - సూర్య వాస్తవం జూన్ 30:** గుత్తి పట్టణం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జనసేన శ్రేణులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ నాయకులు గడపదాటి గ్రా మాల్లోకి వెళ్ళిచూస్తే ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేసిన అభివృద్ధి ఏమిటో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని, కూటమి ప్రభుత్వంతోనే ఈ రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారు. గత ఎలక్షన్లో కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా ప్రజల తిరస్కరించిన కూడా మీకు బుద్ధిరాలేదు. వ్యక్తి గతంగా కాకుండా విధాన పరంగా మాట్లాడడం నేర్చుకోండి. గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కుటుంబ సభ్యులతో కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లడానికి కూడా విమర్శిస్తున్నారు అంటే మీరు ఎంత చౌకబారు రాజకీయాలు చేస్తున్నారో ప్రజలకు అర్థమవుతుంది. రాజకీయాలు మీరు మాత్రమే చేయాలనే ధోరణితో ఉన్నారు. ఆ ఆలోచనని పూర్తిగా స్వస్తి పలికి నీతి నిజాయితీ కలిగిన నాయకులని ప్రోత్సహించాలనే ఆలోచన విధానంతో పవన్ కళ్యాణ్ ముందుకు వెళుతూ పార్టీ పట్ల, సమాజం పట్ల, నిబద్ధత కలిగిన వాసగిరి మణికంఠని ప్రోత్సహిస్తూ జిల్లా కార్యదర్శిగా నియోజకవర్గ బాధ్యుడిని చేశారు. ఇలా కొత్త నాయకులు ఎదగడం రాజకీయాలు చేయడం మీరు జీర్ణించుకోలేక అనవసరపు మాటలు మాట్లాడుతున్నారు అని అర్థమవుతుంది. రాబోయే స్థానిక సమరంలో కూడా ప్రజల ఆశీర్వాదంతో మరొకసారి మీకు మా సత్తా చూపుతాం సిద్ధంగా ఉండండి. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు పాటిల్ సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, పట్టణ జనరల్ సెక్రెటరీ వెంకటపతి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గోరంట్ల నాగయ్య, మండల కార్యదర్శి మిద్దె ఓబులేష్, మురళి నాయక్, గంగరాటాల భాష, ఆమదాల రమేష్, రంగా, రంగస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ అరుణాచలం సేవలు మరువలేనివి



**చెన్నూరు - సూర్య వాస్తవం జూన్ 30:** ఏఎస్ఐ అరుణాచలం విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన విధి నిర్వహణలో భాగంగా ఇక్కడికి వచ్చిన తక్కువ కాలంలోనే తమ తోటి సిబ్బంది అందరితో సఖ్యతగా, స్నేహపూర్వకంగా మెలుగుతూ అందరి మన్ననలు పొందారని, అలాంటి మంచి మనిషి నేడు పదవి విరమణ పొందడం జరిగిందని సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం సాయంత్రం తమ సిబ్బందితో పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ అరుణాచలంను ఘనంగా సత్కరించి ఆయనను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఏఎస్ఐ అరుణాచలం ముఖ స్వభావి అని అందరితో కలిసిమెలిసి విధి నిర్వహణ లోని తమ బాధ్యతలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా చాలా సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని ఏ పోలీస్ స్టేషన్‌లో ఆయన విధులు నిర్వహించిన అక్కడి సిబ్బందితో స్నేహపూర్వకంగా వ్యవహరించే వ్యక్తని అలాంటి మంచి మనసు గల వ్యక్తి అరుణాచలం అని ఆయన కొనియాడారు. నేడు పదవి విరమణ పొందిన ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి తమ కుటుంబ సభ్యులతో చక్కగా కలిసిమెలిసి జీవించాలని ఆయన కోరారు. ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది మాట్లాడుతూ, చెన్నూరు పోలీస్ స్టేషన్‌కు ఈ మధ్య కాలంలోనే బదిలీపై వచ్చిన అరుణాచలం మంచి మనసున్న వ్యక్తని ఆయన అందరితో స్నేహపూర్వకంగా ఉండేవారని అయితే వచ్చిన కొద్ది రోజులలోనే ఆయనకు ఇక్కడే పదవి విరమణ రావడం జరిగిందని తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయు రారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నామని, కుటుంబ సభ్యులతో ఆయన ఈ పదవి విరమణ సందర్భంగా సంతోషంగా గడపాలని కోరుకుంటున్నామని తెలియజేస్తూ, ఆయనను ఘనంగా శాలువాలతో పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్ళు శ్రీరాములు, సుబ్బయ్య, సుబ్బరాజు, పుష్పరాజు, శివారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ నర్స్ సిస్టం సేవలను సద్వినియోగం చేసుకోండి

**- రాష్ట్ర కుటుంబ సంక్షేమ కమిషనర్ వీరపాండ్యన్**



**కుప్పం - సూర్య వాస్తవం జూన్ 30:** కుప్పం నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య నిమిత్తమై టాటా గ్రూప్ ఏర్పాటు చేసిన డిజిటల్ నర్స్ సిస్టంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కుటుంబ సంక్షేమ కమిషనర్ వీర పాండ్యన్ తెలిపారు. సోమవారం కుప్పం నియోజకవర్గం లోని విజాలాపురం పిహెచ్‌సిలో డిజిటల్ నర్స్ సిస్టం యొక్క పని తీరును ఆయన పరిశీలించారు. దీని ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సౌకర్యాలు ఏ విధంగా అందుతాయో ప్రత్యక్షంగా పరిశీలించి అధికారుల నుంచి వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న “అభ ఐడి” లో వివరాలు నమోదు చేసుకుని నాణ్యమైన ఆరోగ్య సేవలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. దీని ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్, గుండెజబ్బులు, క్యాన్సర్లు, థైరాయిడ్ లాంటివి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ దేవి, చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డీఎన్సీ ఐటీ మేనేజర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మాంజలి, స్థానిక డాక్టర్ పూజిత, విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కాపు దంపతులు



**రాయదుర్గం – సూర్య వాస్తవం జూన్ 30:** త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీజేపీ నాయకులు, కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు కాపు భారతి సోమవారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం త్రిపుర రాష్ట్ర గవర్నర్‌కు కాపు దంపతులు శాలువాతో సన్మానించారు.

## రవాణా శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆరోగ్యశాఖ మంత్రి

### - కలసి అల్పాహారం చేసిన మంత్రులు



**రాయచోటి, విజయవాడ – సూర్య వాస్తవం, జూన్ 30:** రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డిని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విజయవాడలోని రవాణా శాఖ మంత్రి క్యాంపు కార్యా లయంలో సోమవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. రెండు శాఖల పరస్పర సహకారంపై మంత్రుల మధ్య చర్చలు జరగగా, అనంతరం ఇద్దరు మంత్రులు కలసి అల్పాహారం కూడా స్వీకరించారు. అనంతరం వారి శాఖల అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించుకున్నారని మంత్రి మండిపల్లి క్యాంప్ కార్యాలయ సమాచారం.

## మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్

### - టీడీపీ యువ నాయకుడు మౌర్య రెడ్డి



**రాయచోటి – సూర్య వాస్తవం, జూన్ 30:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణం లోని క్యాంపు కార్యాల యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మౌర్యరెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న మయ్య జిల్లాలోని వివిధ దూం్రప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ తరగతి గదుల విద్యుత్ సరఫరాకు మరమ్మతులు

### - జనసేన పార్టీ నాయకులు



**గుత్తి – సూర్య వాస్తవం, జూన్ 30:** గుత్తి పట్టణం కర్నూల్ రోడ్‌లో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఆర్.ఓ వాటర్ ప్లాంట్, కొన్ని తరగతి గదులకు విద్యుత్ సరఫరా కావడం లేదని జనసేన పార్టీ నాయకులు తెలుసుకొని ఎలక్ట్రిషన్, టెక్నీషియన్‌ని పిలిపించి బాగు చేయించడం జరిగింది. ఆర్ఓ ప్లాంట్ ఒక వారం టైం పడు తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి మిద్దె ఓబులేష్, మురళి నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, జూన్ 30:** కారుణ్య నియామకాల భర్తీకి తగిన చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. సోమవారం అనంత పురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కారుణ్య నియామకాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల భర్తీకి అవసరమైన చెక్ లిస్ట్ తయారు చేయాల న్నారు. ఏదైనా నియామకం చేసినప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, డిప్యూటీ తహసీల్దార్‌లు మారుతి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, అమరావతి – సూర్య వాస్తవం, జూన్ 30:** దేవాదాయ, ధర్మాదాయ శాఖ రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం అమరావతి సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి గురించి సమావేశమైనట్లు సమాచారం.

# ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు


### - టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలి
### - గతంలో వైసీపీ చేసిన దుర్మార్గపు అవినీతి పరిపాలనను కూడా తెలియజేయాలి
### - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా



**రాయచోటి – సూర్య వాస్తవం, జూన్ 30:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారంగా మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారంగా ప్రతి ఒక్కటి ప్రజల దగ్గర తీసుకెళ్తూ ప్రజాభీష్టం మేరకే పరిపాలన చేస్తున్న దేశంలో ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కుప్పం పరిశీలిప్పుడు గాజుల ఖాదర్ బాషా అన్నారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు సుపరిపాలన తొలి అడుగు శిక్షణ కార్యక్రమంలో గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ దేశంలో వృద్ధులకు 4000 రూపాయలు వితంతువులకు 6000 పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఇంటింటికి వెళ్లి తెలియపరచాలని తెలిపారు. ఆ గొప్ప మనసున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని చెప్పారు. గతంలో వైసిపి ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే 3000 రూపాయలు పెన్షన్ అందిస్తానని చెప్పి ఐదు సంవత్సరంల పాటు ఒక్కొక్క సంవత్సరానికి 250 రూపాయలు పెంచుతూ 3000 రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పూర్తిగా వైసిపి ప్రభుత్వం మోసపూరిత ప్రభుత్వమని చెప్పారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లి ఖాతాలలో ఒక్కొక్కరికి 13000 రూపాయలు మరియు 2000 రూపాయలు స్కూల్ డెవలప్మెంట్ కింద అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. అదే వైసీపీ ప్రభుత్వంలో అమ్మ ఒడి అని ఇంట్లో అందరికీ ఇస్తానని చెప్పి ఒకరికే ఇచ్చి ఆ ఒక్కరి కూడా ఎన్నో రకాలుగా కోత విధించిందని తెలిపారు. పేద మహిళలు కట్టెల పొయ్యిలో వంటలు చేసుకుని తద్వారా రోగాల బారిన పడకుండా వారికి దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లు తెరిచి కేవలం ఉదయం మధ్యాహ్నం సాయంత్రం మూడు పూటలా 15 రూపాయలకే రుచికరమైన భోజనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలిపారు. వైసీపీ పరిపాలనలో గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల దుస్థితి చూస్తే గుంతల మయమైన రోడ్లు గర్భిణీ స్త్రీలు ఆటోలలోవెళ్లలేని పరిస్థితి అటువంటిది తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వేల కిలోమీటర్లు రోడ్లు వేయించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టపోతున్నారని తెలిపారు. మహిళా శక్తి పథకం కింద ఇంట్లో ఎంతమంది మహిళలు ఉంటే ఒక్కొక్కరికి 1500 రూపాయలు చొప్పున 18 సంవత్సరములు పైబడిన 59 సంవత్సరంలోపు ఉన్నవారికి ఇచ్చేందుకు త్వరలో శ్రీకారం చుట్టపోతున్నారని తెలిపారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు భరోసా కింద కేంద్ర సహాయంతో ప్రతి రైతుకు సంవత్సరానికి 20000 రూపాయలు త్వరలో ఇవ్వబోతున్నారని తెలిపారు. ఇవే కాకుండా మేనిఫెస్టోలో చెప్పనవి కూడా ప్రజలకు అభివృద్ధి చేస్తూ నిరంతరం ప్రజల కోసమే శ్రమిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాయచోటి నియోజకవర్గం లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు లేని చోట ఎన్నో కిలోమీటర్లు రోడ్లు వేసి గుంతల మయమైన రోడ్లను కూడా రోడ్లు వేయించిన ఘనత మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిఅని అన్నారు. ప్రజల కష్టము తన కష్టంగా భావిస్తూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు కూడా ప్రజల కష్టాలు తీరుస్తూ వెళుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అని చెప్పారు. రాయచోటిలో ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో జరుగుతాయని తెలిపారు.

# పదవీ విరమణ ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి – సూర్య వాస్తవం జూన్ 30:** రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, ల్యాండ్ సెక్షన్ సూపరింటెం డెంట్ దైవాదీనం లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఘనంగా సన్మానించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం– పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం పదవీ విరమణ పొందిన మదనపల్లి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘ వేంద్ర, ల్యాండ్ సెక్షన్ సూపరింటెం డెంట్ దైవాదీనం లకు కలెక్టర్ శాలువాలు కప్పి పూలమాలలతోసత్కరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా రెవిన్యూఅధికారిమధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడు తూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ, పదవీ విరమణలు సర్వసాధారణ మని, రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, ల్యాండ్ సెక్షన్ సూపరిం టెండెంట్ దైవాదీనంలు ప్రజలకు విస్తృత సేవలు అందించారన్నారు. రెవెన్యూ సేవలు అందించడంతోపాటు 2024 సాధారణ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించా రన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందించడంలో రెవెన్యూశాఖ ప్రధానమైందన్నారు. రెవెన్యూశాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మిగతా శాఖలను కూడా సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్, తాసిల్దార్ దైవాదీనంలను, కలెక్టర్ శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.

# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి – సూర్య వాస్తవం, జూన్ 30:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా విజ్ఞప్తులను నిశితంగా పరిశీలించి సమస్యలను ఎప్పటికప్పుడు బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం– పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరిం చిన ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అత్యంత ప్రాధాన్యతతో జవాబుదారి తనంతో పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధి లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యకు సంబంధించిన పరిష్కారంతో పాటు ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్‌ను కూడా ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని ఈ విషయాన్ని గుర్తెరిగి అధికారులందరూ ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్‌డిసి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీపై సమీక్ష

### - గ్రామ, మండలస్థాయి టీడీపీ నాయకులకు దిశానిర్దేశం చేసిన నేతలు



**రాయచోటి – సూర్య వాస్తవం, జూన్ 30:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమ వారం "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని టిడిపి ముఖ్య నేతలు నిర్వహించారు. గ్రామ, మండలస్థాయి తెలుగుదేశం పార్టీ నాయ కులు ఈ సమావేశంలో పాల్గొని, కార్యక్రమాన్ని ప్రభావవంతంగా అమలు చేయాల్సిన తీరుపై చర్చించారు. సంవత్సర కాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై అదే విధంగా ప్రజలలో పార్టీ విధానాలు, అభిప్రాయాలను పరిచయం చేయాలని ఈ సమావేశంలో నాయకులు నిర్ణయించారు. ఈ సమా వేశంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని పరిపాలనలో తొలి అడుగు -ఇంటింటికి టిడిపిపై సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 65 సంవత్సరాలు పైబడిన వారికి


# ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ

- ప్రకియను వేగవంతంగా పూర్తి చేయాలి
- ఉపాధి హామీ పథకం కింద పనులను ఎక్కువగా చేపట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 30 :** 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సాయంత్రం సివిల్ సప్లయిస్, ఉపాధి హామీ పథకం పనులు, జి.ఎస్.డబ్ల్యు,ఎస్, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిఎస్డిటిలు, ఇతర మండల స్థాయి అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగంగా పూర్తి చేయాలని, ఇప్పటివరకు 51 శాతానికి పైగా రేషన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, వందశాతం రేషన్ పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రేషన్ పంపిణీలో సెట్టూరు మండలం వెనుకబడి ఉందని, వెంటనే పురోగతి చూపించాలన్నారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి రేషన్ కార్డులలో మెంబర్ డిలేషన్, కొత్త రేషన్ కార్డులు మంజూరు, రేషన్ కార్డులలో చిరునామా మార్పు, డిజిటల్ సైన్, ఈకేవైసీ, తల్లికి వందనంలో జాయింట్ ఎల్పీఎంలు, చిల్డ్రన్ వితౌట్ బర్త్ సర్టిఫికెట్, సచివాలయం సేవల్లో చలాన్ల జనరేట్ పెండింగ్, ఆధార్ అప్డేట్, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు,ఎస్ అంశాలకు సంబంధించి ఎన్పీసీఐ లింక్, స్కూల్ చిల్డ్రన్ మదర్ ఎన్పిసిఐ యాక్టివేట్, సిటిజన్ ఈకేవైసీ, తదితర అంశాలలో పెండింగ్ పూర్తి చేసి పురోగతి తీసుకురావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి శైలజ, డ్వామా ఎపిడి సుధాకర్, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం బిజెపి అధ్యక్షుడిగా ఎన్.ఎస్ తులసి నాథ్



**కుప్పం-సూర్యా వాస్తవం, జూన్ 30:** జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుప్పం నియోజకవర్గ నేత తులసి నాథ్ బిజెపి అధిష్టానం కుప్పం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించింది. ఈ మెరకు ఆ పార్టీ కార్యాలయం ప్రకటనలో పేర్కొంది. కుప్పం నియోజకవర్గం ఇతరత్రా కార్యక్రమాలను ఆయన పర్యవేక్షిస్తారని ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. కుప్పం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన ఎన్ఎస్ తులసినాథ్ నియా మకాన్ని కూట మి పార్టీ నేతలైన తెలుగుదేశం జనసేన పార్టీ నేతలు పరిగణలోకి తీసుకోవాలని ఆ ప్రకటన లో కోరారు. కాగా నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం ఎన్ ఎస్ తులసి నాథ్ నియమించడంపై కుప్పం నియోజకవర్గ బిజెపి నేతలు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు పార్టీ అధిష్టానానికి జిల్లా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు కాగా తనను కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ నేతలకు అధిష్టానానికి ఎన్ఎస్ తులసినాథ్ కృతజ్ఞతలు తెలుపుకుంటూ రాష్ట్ర బిజెపి పార్టీ తనపై ఉంచిన బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహిస్తానని మీడియాకు తెలిపారు. కుప్పం నియోజకవర్గ పరిధిలో పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేస్తానని ప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున న్యాయం జరిగేలా చేస్తానని ఆయన మీడియాకు తెలిపారు.

## రాష్ట్ర నూతన అధ్యక్షులను.. కలిసిన మాజీ ఎమ్మెల్యే కాపు

**రాయదుర్గం -సూర్యా వాస్తవం, జూన్ 30:** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవ్‌ను గౌరవ పూర్వకంగా కలిసి బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి, ఆమె సతీమణి రాష్ట్ర నూతన బిజెపి అధ్యక్షులకుశుభాకాంక్షలు తెలియపరిచారు.





# వివాహేతర సంబంధమే హత్యకు కారణం



**హిందూపురం -సూర్య వాస్తవం, జూన్ 30:** లేపాక్షి మండలం మైదుగోళం గ్రామంలో గత 3, 4 రోజుల క్రితం జరిగిన హత్య కేసులో అదే గ్రామానికి చెందిన బోయ గోవిందప్ప ఆనంద్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన హిందూపురం డీఎస్పీ కేవీ మహేష్... ఈ కేసులో చనిపోయిన రవికుమార్, వయస్సు36 సం.లు సన్ ఆఫ్ అశ్వతప్ప, మైదుగోళం గ్రామము లేపాక్షి మండలము అదే గ్రామానికి చెందిన ఎ-2 ముద్దాయి అయిన బోయ ఆనంద్ సన్ ఆఫ్ వెంకట రమణప్ప భార్య అయిన శాంతమ్మతో గత కొంత కాలముగా అక్రమ సంబందం కలిగి ఉన్నాడని. తెలిసి ముద్దాయిలు ఆనంద్, అతని తమ్ముడు గోవిందరాజు పోతే రవికుమార్‌ను పలుమార్లు దండించి అక్రమ సంబంధం మానుకోమని చెప్పినప్పటికీను రవికుమార్ తన ప్రవర్తనను మార్చుకోకుండా ఉండగా ముద్దాయిలు ఇద్దరు అతనిపై పగ పెంచుకొని ఉండి అతన్ని చంపాలనే ఉద్దేశ్యముతో పథకము ప్రకారము, 24వ తేదీన సాయంకాలము రవి కుమారును మద్యము త్రాగెందుకుగాను పిలిచినారు. అందుకు రవి కుమార్ కూడా ఒప్పుకొని తన ఇంటినుండి చికెన్ చేయించుకొని బాక్స్‌లో చికెన్ తీసుకొని ముద్దాయిలు ఆనంద్ , అతని తమ్ముడు గోవిందరాజులతో పాటు కలిసి మైదుగోళము గ్రామము శివార్లలో ఉన్న కురుబ లింగప్ప బీడు భూమిలో కూర్చొని మద్యము త్రాగు చుండగా, రాత్రి సుమారు 10గం సమయములో మృతుడు రవి కుమార్ మద్యము మత్తులో ఉండటము అవకాశముగా భావించి, ముద్దాయిలు ఇద్దరూ ముందుగానే నేరస్థలములో పెట్టి ఉంచిన వేటకొడవలి తీసుకొని వచ్చి, మృతుడు రవి కుమార్ పై దాడి చేసి, అతి కిరాతకముగా నరికి తలను మొండెమునుండి వేరు చేసి తలను ప్లాస్టిక్ సంచిలోవేసి లింగప్ప పొలములోనే ఉన్న నీటి గుంటలో పడవేసినారు. సత్య సాయి జిల్లా ఎస్పీ రత్నం ఆదేశాల మేరకు ప్రత్యేక బృందంగా ఏర్పడి నిందితులని పట్టుకున్నారు. డీఎస్పీ ఆధ్వర్యంలో,రూరల్ సీఐ కె.జనార్ధన్ లేపాక్షి యస్ఐ యస్. నరేంద్ర, సిబ్బంది సహాయముతో అరెస్ట్ చేయడమైనది. నిందితుల ఒప్పుకోలు మేరకు వారు హత్యకు ఉపయోగించిన ద్విచక్ర వాహ నము ఒక వేట కొడవలి స్వాధీనం చేయబ డినవి. నిందితులను రిమాండు నిమిత్తము కోర్ట్ వారి ఎదుట హాజరు పరచనున్నారు.

## తహశీల్దార్‌కు ఘన సన్మానం



**పెళ్లకూరు -సూర్యా వాస్తవం, జూన్ 30:**
పెళ్లకూరు మండలంలో నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. హరికృష్ణకు రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానం నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో బదిలీలను చేపట్టిన నేపథ్యంలో, ఇప్పటి వరకు పెళ్లకూరు తాసిల్దార్‌గా విధులు నిర్వహించిన ద్వారకానాథ్ రెడ్డిని బాలాయపల్లి మండలానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిహెచ్. హరికృష్ణను పెళ్లకూరు మండల తాసిల్దార్‌గా నియ మించారు. సోమవారం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది పూలమాలలు, శాలువాతో హరికృష్ణను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా ఉంటుందని ఆయన తెలిపారు.

### ఉపాధిహామీలో

# అంతులేని అవినీతిపై విచారణ చేపట్టాలి



**హిందూపురం రూరల్- సూర్య వాస్తవం, జూన్ 30:**
సర్పంచుల తల్లికి వందనం అమలు చేయాలి వైఎస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కులశేఖర్ రెడ్డి డిమాండ్ ఉపాధి హామీ పథకంలో అంతులేని అవినీతి తాండవం చేస్తోందని, కూటమి ప్రభుత్వ తీరుతో కూలీలకు అన్యాయం జరుగుతోందని వైఎస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు కులశేఖర్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు.. పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక సూచనలతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు..ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేయించాలన్నారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. చట్టం మేరకు ఉపాధి హామీ పనులు గ్రామ పంచాయితీల ద్వారానే జరిపించాలనీ, కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనంలో కోర్రీ లు పెట్టీ సర్పంచులకు ఎగ్గొట్టిందని తల్లికి వందనం పథకాన్ని సర్పంచు లకు తక్షణమే వర్తింపచేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్రం విడుదల చేసిన15వ ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసిన నిధులు1,150 కోట్లు స్థానిక సంస్థలకు తక్షణమే జమచేయాలనీ,ఈ బిల్లుల చెల్లింపుల్లో రాజకీయ జోక్యం లేకుండా చేయాలన్నారు.

.రాజ్యాంగంలోని ఆర్టికల్ 73,74 సవరణల మేరకు సర్పంచులకు ఉన్న అధికా రాలను అమలు చేయాలనీ తెలిపారు. జీఓ ఎం.ఎస్. నెం.11ని రద్దు పరిచి 1,350 మంది పంచాయితీ సెక్రటరీలకు పోస్టిం గులు ఇచ్చి 10 నెలలుగా పెండింగులో ఉన్న జీతాలను విడుదల చేయాల నీ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ హామీ మేరకు, గ్రామాల్లో వసూలు చేస్తున్న ఇంటి పన్నులను స్థానిక సంస్థల ఖాతాల్లో జమచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీలకు గౌరవ వేతనాలు వెంటనే పెంచి సముచితగౌరవం ఇవ్వాలన్నారు. తమ డిమాండ్ల నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు.

## రగ్బీ పోటీలలో బాలికలు రెండవ స్థానం

**హిందూపురం- సూర్య వాస్తవం, జూన్ 30:** పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో చదివిన బాలికలు ఈ నెల 28, 29 తేదీలలో కర్నూల్, ఆదర్శ విద్యా మందిర్ గ్రౌండ్ లో జరిగిన రగ్బీ జూనియర్ బాలికల పోటీల్లో రెండవ స్థానంలో నిలిచి జాతీయస్థాయిలో ఆడడానికి స్థానాన్ని దక్కించుకున్న వారిని హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ అవార్డు కౌన్సిలర్ రహమత్ అభినందించారు. అనంతరం వారికి ట్రోఫీని మెడల్స్‌ను, సర్టిఫికెట్లను అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగమణి సెక్రెటరీ కే ఏ సినిమాలిక్క పి.టి. రూప టీడీపీ నాయకులు ఇందాద్ ఐటీడీపీ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



# ముత్తు స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ వితరణ

**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 30:** మదనపల్లి పట్టణం దేవత నగర్‌లో గల చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థను సోమవారం జీవదయ గ్రూపు సభ్యులు సందర్శించారు. ఇందులో భాగంగా ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులకు అవసరమైయ్యే రూ.33 వేల విలువ చేసే 70 జతల స్కూల్ యూనిఫామ్స్‌ను వితరణ చేశారు. ఈ సంద ర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ... రాజస్థానీ మార్వాడి కుటుంబ సభ్యులు మదనపల్లెలో వచ్చి నివాసం వుంటూ వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ వ్యాపార రంగంలో తమకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నారని కొనియాడారు. వారు అభివృద్ధి చెందుతూనే సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ప్రతి సంవ త్సరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని అవసరాలను గుర్తించి పిల్లల అభివృద్ధి కి తమ వంతు సహకరిస్తుంటారని గుర్తు చేశారు. సొంత లాభం కొంత మానుకొని తోటి వారికి తోడ్పడవోయ్ అనే జీవదయ గ్రూపు సభ్యులు 70 జతల స్కూల్ యూనిఫామ్స్ అందించడం చాలా సంతోషకరమని కొనియాడారు. జీవదయ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలతో పాటు నిరాధారణకు గురైన పిల్లల పట్ల వారికున్న అంకితభావం, వృద్ధుల ఆలనా పాలన చూసుకుంటున్న విధానం తమకు చాలా స్ఫూర్తి దాయ కంగా ఉన్నాయన్నారు. అందులో భాగంగా నే ప్రతి సంవత్సరం తమకు వచ్చిన లాభాలలో కొంత భాగం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో నిరాధారణకు గురైన పిల్లలకు అభివృద్ధికి అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా అందిస్తామని భరోసా ఇచ్చారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ జీవదయ గ్రూప్ సభ్యులకి సంస్థ జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.






## ‘ఆంధ్రా కింగ్ తాలూకా’

# షెడ్యూల్ షూటింగ్ ప్రారంభం



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.
తాజా షూటింగ్ షెడ్యూల్ ఈరోజు రాజమండ్రిలో ప్రారంభమైంది. రామ్ పోతినే, కన్నడ స్టార్ ఉపేంద్రలపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ ఆసక్తికరమైన కథాంశంలో రామ్ డై హార్డ్ అభిమాని పాత్రను పోషిస్తుండగా, ఉపేంద్ర సూపర్ స్టార్ గా పాత్రలో కనిపిస్తారు. ఇటీవల విడుదలైన ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ టైటిల్ గ్లింప్స్ కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది.
లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే రామ్ సరసన కథానాయికగా నటిస్తోంది. టాప్ టెక్నిషియన్స్ తో ఈ ప్రాజెక్ట్ అత్యున్నత స్థాయి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్గా పని చ్ఛేస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ట్యాలెంటెడ్ స్టార్ కాస్ట్, అద్భుతమైన కథాంశం, హై ప్రొడక్షన్ వాల్యూస్ తో ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ ఒక అద్భుతమైన ఎంటర్టైనర్గా రూపుదిద్దుకుంటోంది.
తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, ఋఎ గణేష్

## ‘మేఘాలు చెప్పిన ప్రేమ కథ’

**జూలై 17న గ్రాండ్ రిలీజ్**




యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా ‘మేఘాలు చెప్పిన ప్రేమ కథ’లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు, సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. జూలై 17న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. హీరో నరేష్ అగస్త్యతో పాటు ప్రధాన నటులంతా కనిపించిన రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ పోస్టర్ చాలా ప్లజెంట్ గా వుంది. జస్టిన్ ప్రభాకరన్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. మోహన కృష్ణ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తు న్నారు, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. ‘మేఘాలు చెప్పిన ప్రేమ కథ’ ఆడియన్స్ కి మంచి థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. **తారాగణం:** నరేష్ అగస్త్య, రబియా ఖాతూన్, రాధిక శరత్కుమార్, తనికెళ్ల భరణి, వెంకటేష్ కాకుమాను, విద్యుల్లేఖ, సుమన్, ఆమని, తులసి, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ కార్తికేయ, మోహన్ రామన్ .

## ‘ఇఎన్ఇ’

# రిపీట్ అనౌన్స్మెంట్




**‘ఈ నగరానికి ఏమైంది’** సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని, ముఖ్యంగా యువతను ఆకట్టుకుని సంచలనాత్మక విజయం సాధించి కల్ట్ క్లాసిక్గా నిలిచింది. సినిమా రీరిలిజ్ మరింత ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేసింది. సినిమాలో పాత్రలు, హ్యూమర్, లైఫ్ కి కనెక్ట్ అయ్యే కథతో ఈ చిత్రం మ్యాసీవ్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇప్పుడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్ అధికారికంగా అనౌన్స్ చేశారు. ఇఔఇ రిపీట్ టైటిల్ తో ఈ ప్రాజెక్ట్ యూత్ఫుల్ ఎంటర్టైన్మెంట్తో మళ్ళీ అదరగొట్టబోతోందనే హామీ ఇస్తోంది. దాదాపు ఒరిజినల్ స్టార్ కాస్ట్, టెక్నికల్ టీం తో తిరిగి వస్తున్న ఈ సీక్వెల్ నోస్టాల్జియా ఫీలింగ్ ని కలిగిస్తుంది.

ఫస్ట్ పార్ట్లో అందరినీ అలరించిన గ్యాంగ్ విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాను మరోసారి మ్యాడ్నెస్ క్రియేట్ చేయబోతున్నారు. ఒరిజినల్ ని క్రియేట్ చేసిన క్రియేటివ్ పవర్ హౌస్ తరుణ్ భాస్కర్ ఈ సీక్వెల్ కు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ ఒరిజినల్స్, సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ల పై డి. సురేష్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మిస్తున్నారు.

టైటిల్ అనౌన్స్మెంట్ కూడా ఒక హిలేరియస్ ట్రీట్ లా వుంది. ఈ మూవీ టైటిల్ ఇఎన్ఇ రిపీట్. ఇది మరో యూత్ఫుల్ ఎంటర్టైన్మెంట్ ని ప్రామిస్ చేస్తోంది. టైటిల్ లోగో తెలుగు లెటర్స్ ని తెలివిగా మిక్స్ చేస్తోంది. ఇక్కడ ఇఔఇ యొక్క మొదటి, చివరి అక్షరాలు తెలుగులో కనిపిస్తాయి, చివరి అక్షరాలు తిప్పబడి మూవీ ఆఫ్బీట్ టోన్ను ప్రజెంట్ చేస్తున్నాయి. ఏలనాటి శని పోయింది.

కన్యారాశి టైమ్ ఒచ్చింది అనే ట్యాగ్లైన్, గాలిలో ఎగిరిపోతున్న బట్టలు, బ్రీఫ్కేస్, బీర్ బాటిళ్లు, సన్ గ్లాసెస్, విమాన టికెట్ ఇవన్నీ ఆకాశమంత సాహసాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఇది కేవలం కొనసాగింపునే కాదు, మ్యాడ్ నెస్ ని మరింత పెంచుతుంది. ఎంటర్ టైన్మెంట్, ఎనర్జీని రెట్టింపు చేస్తుందని హామీ ఇస్తుంది.
ఈ సీక్వెల్ ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఒరిజినల్ కంపోజర్ వివేక్ సాగర్ సంగీతం అందిస్తు సిరీస్ సిగ్నేచర్ వైబ్ను కొనసాగిస్తున్నారు. ఏ ఆరోన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. రవితేజ గిరిజాల ఎడిటర్. సౌమిత్రి ఎన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.
ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పూర్తి స్థాయిలో జరుగుతోంది.
**తారాగణం:** విశ్వక్ సేన్, సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమతం, వెంకటేష్ కాకుమాను



# బిసిసిఐ ది సరైన నిర్ణయం కాదు

## - ఏబీ డివిలియర్స్



భారత జట్టు ఇంగ్లండ్లో పర్యటిస్తోన్న వేళ ఐదు టెస్ట్ మ్యాచ్ల సిరీస్లోని మొదటి టెస్ట్లో టీమిండియా పరాజయం పొందింది. జులై 2 వ తేదీ నుంచి ఎడ్జ్బాస్టన్లో రెండో టెస్ట్ మ్యాచ్ ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడటం లేదని తెలుస్తోంది. వర్క్ లోడ్ కారణంగా బుమ్రాటెస్ట్ సిరీస్లో మూడు మ్యాచ్లు మాత్రమే ఆడనున్నారు తాను అన్ని మ్యాచ్లు ఆడలేనని సిరీస్కు ముందే బుమ్రా చెప్పారు. అందుకు బీసీసీఐ ఒకే చెప్పింది. బీసీసీఐపై నిర్ణయంపై తాజాగా దక్షిణా ఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందించారు. బీసీసీఐది సరైన నిర్ణయం కాదని అతడు అభిప్రాయపడ్డాడు. ఏబీ డివిలియర్స్ తన యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడుతూ” జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోనే అద్భుతమైన బౌలర్. ఇంగ్లండ్లో అతడిని కేవలం మూడు టెస్టుల్లోనే ఆడించడం సరైన నిర్ణయం కాదు. టెస్ట్ క్రికెట్ అత్యున్న తమైనది. అందుకే బుమ్రాను ఈ సిరీస్లోని అన్ని టెస్టుల్లో ఆడించాలి. వర్క్లోడ్ మేనేజ్మెంట్లో భాగంగా విశ్రాంతి ఇవ్వాల నుకుంటే, అంతగా ప్రాముఖ్యంలేని టీ20, వన్డేల్లో ఆడించొద్దు.
నేను కెప్టెన్గా ఉన్నప్పుడు డేల్ స్టెయిన్ను అలానే ఆడించేవాళ్లం. వర్క్లోడ్ నేపథ్యంలో స్టెయిన్ను ప్రాముఖ్యత లేని టీ 20, వన్డే సిరీస్లలో విశ్రాంతి ఇచ్చి.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్తో జరిగే పెద్ద టెస్ట్ సిరీస్లలో ఆడించేవాళ్ళం. భారత్ యాజమాన్యం బుమ్రాకు టెస్ట్ల్లో విశ్రాంతినిస్తోంది. బుమ్రా 5 టెస్ట్ మ్యాచ్లు ఆడొద్దని వైద్యుడు సూచించి ఉంటా డేమో.అదేనిజమైతే.. దాన్ని మనం గౌరవించాలి ” అని పేర్కొన్నారు.

# ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డుపై జైస్వాల్ కన్ను..

- -97 పరుగుల దూరంలో యువ సంచలనం!
- - టెస్టుల్లో అత్యంత వేగంగా 2000 పరుగుల రికార్డుకు చేరువలో జైస్వాల్
- - ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డును బద్దలు కొట్టేందుకు గొప్ప అవకాశం
- - 40 ఇన్నింగ్స్లలో ఈ ఘనత సాధించిన దిగ్గజాలు
- - ప్రస్తుతం 38 ఇన్నింగ్స్లలో 1903 పరుగులు చేసిన యశస్వి
- - రికార్డు బ్రేక్ చేయాలంటే మరో 97 పరుగులు అవసరం
- - ఇంగ్లాండ్తో రెండో టెస్టులో ఈ ఫీట్ అందుకునే ఛాన్స్



టీమిండియా యువ సంచలనం, ఓపెనర్ యశస్వి జైస్వాల్ టెస్టు క్రికెట్లో ఓ అరుదైన రికార్డుకు అత్యంత చేరువలో ఉన్నాడు. భారత క్రికెట్ దిగ్గజాలైన రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ల పేరిట ఉన్న ప్రతిష్ఠాత్మక రికార్డును బద్దలు కొట్టేందుకు సిద్ధమయ్యాడు. టెస్టు ఫార్మాట్లో అత్యంత వేగంగా 2వేల పరుగులు పూర్తిచేసిన భారత బ్యాటర్గా నిలిచే సువర్ణావకాశం అతడి ముందు నిలిచింది.ప్రస్తుతం ఈ రికార్డు ద్రవిడ్, సెహ్వాగ్ల పేరిట సంయుక్తంగా ఉంది. వీరిద్దరూ తమ కెరీర్లో 40 ఇన్నింగ్స్లలో 2000 పరుగుల మైలురాయిని చేరుకున్నారు. 1999లో న్యూజిలాండ్పై ద్రవిడ్ ఈ ఘనత సాధించగా, 2004లో ఆస్ట్రేలియాపై సెహ్వాగ్ దీనిని అందుకున్నాడు. అయితే, 2023 జులైలో వెస్టిండీస్పై అరంగేట్రం చేసిన యశస్వి జైస్వాల్ కేవలం 38 టెస్టు ఇన్నింగ్స్లలోనే 52.86 సగటుతో 1,903 పరుగులు సాధించి అద్భుత ఫామ్లో ఉన్నాడు.ఈ నేపథ్యంలో జులై 2 నుంచి బర్మింగ్హామ్లోని ఎడ్జ్బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్తో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్ జైస్వాల్కు కీలకం కానుంది. ఈ మ్యాచ్లో అతను మరో 97 పరుగులు చేయగలిగితే, కేవలం 39 ఇన్నింగ్స్లలోనే 2,000 పరుగుల మార్క్ను అందుకుంటాడు. తద్వారా ద్రవిడ్, సెహ్వాగ్లను వెనక్కి నెట్టి సరికొత్త చరిత్ర సృష్టిస్తాడు.

## ‘కెప్టెన్ కూల్’

# ట్రేడ్మార్క్ కోసం ధోనీ దరఖాస్తు..

- - ఇకపై ఆ పేరు ఆయనకే సొంతం!
- - జూన్ 5న దరఖాస్తు.. జూన్ 16న ట్రేడ్మార్క్ జర్నల్లో ప్రచురణ
- - క్రీడా శిక్షణ సేవల కేటగిరీలో ట్రేడ్మార్క్ రిజిస్ట్రేషన్
- - ఇటీవలే ఐసీసీ ‘హాల్ ఆఫ్ ఫేమ్’ గౌరవం అందుకున్న మహీ



భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ తన బిరుదు ‘కెప్టెన్ కూల్’ను అధికారికంగా సొంతం చేసుకునే దిశగా కీలక అడుగు వేశాడు. మైదానంలో ఎంతటి ఒత్తిడిలోనైనా ప్రశాంతంగా ఉంటూ జట్టును విజయపథంలో నడిపించడం ద్వారా ఆయనకు ఈ పేరు స్థిరపడింది. ఇప్పుడు ఇదే పేరును ట్రేడ్మార్క్గా నమోదు చేసేందుకు ఆయన దరఖాస్తు చేసుకున్నాడు. ట్రేడ్ మార్క్స్ రిజిస్ట్రీ పోర్టల్ వెల్లడించిన సమాచారం ప్రకారం... జూన్ 5న ధోనీ ఈ దరఖాస్తును దాఖలు చేశాడు. దీనిని అధికారిక ట్రేడ్మార్క్ జర్నల్లో జూన్ 16న ప్రచురించారు. ప్రస్తుతం ఈ దరఖాస్తు ‘ఆమోదించబడింది, ప్రచారం చేయబడింది’ అనే దశలో ఉన్నట్లు పోర్టల్ చూపిస్తోంది. క్రీడా శిక్షణ, క్రీడా శిక్షణా సౌకర్యాల కల్పన, క్రీడల్లో కోచింగ్ ఇచ్చే సేవల కేటగిరీ కింద ఈ ట్రేడ్మార్క్ను ప్రతిపాదించారు. కాగా, ట్రేడ్మార్క్ దరఖాస్తు విషయంపై ధోనీ బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు.అయితే, ధోనీ కంటే ముందే ప్రభా స్కిల్ స్పోర్ట్స్ (ఓపీసీ) ప్రైవేట్ లిమిటెడ్ అనే మరో సంస్థ కూడా ‘కెప్టెన్ కూల్’ పేరు కోసం ట్రేడ్మార్క్కు దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. కాగా, ఆ సంస్థ దరఖాస్తు స్టేటస్ ‘రెక్టిఫికేషన్ ఫైల్డ్’ అని చూపిస్తుండటం గమనార్హం.ఇక, ఈ నెల ప్రారంభంలోనే ధోనీ ఐసీసీ ‘హాల్ ఆఫ్ ఫేమ్’ 2025 సంవత్సరానికి గాను ఎంపికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్, దక్షిణాఫ్రికా ఆటగాడు హాషీమ్ ఆమ్లా సహా మరో ఏడుగురు క్రికెటర్లకు ఈ అరుదైన గౌరవం దక్కింది.ఈ సందర్భంగా ఐసీసీ ధోనీని ప్రశంసలతో ముంచెత్తింది. “ధోనీ కేవలం గణాంకాలలోనే కాకుండా అసాధారణమైన నిలకడ, ఫిట్నెస్, సుదీర్ఘ కెరీర్తోనూ రాణించాడు. ఒత్తిడిలో ప్రశాంతంగా ఉండటం, అసమానమైన వ్యూహాత్మక నైపుణ్యంతో పాటు పరిమిత ఓవర్ల ఫార్మాట్లలో ఒక మార్గదర్శకుడిగా నిలిచాడు. ఆటలో గొప్ప ఫినిషర్లలో, నాయకులలో, వికెట్ కీపర్లలో ఒకరిగా ఆయన వారసత్వానికి గుర్తింపుగా ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్లోకి చేర్చడం ద్వారా గౌరవిస్తున్నాం” అని ఐసీసీ తన ప్రకటనలో కొనియాడింది.



## పారదర్శకంగా కొనసాగుతున్న గ్రామ, వార్డు మహిళా పోలీసుల బదిలీలు

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్ కనుసన్నలలో ఎలాంటి పొరపాట్లు, అక్రమాలకు తావులేకుండా పకడ్బందీగా చర్యలు**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 30:** సోమవారం నాడు నిర్వహించిన బదిలీల్లో వారి ర్యాంకుల ఆధారంగా మ్యూచు వల్ ట్రాన్స్ఫర్, స్పౌస్ కోటా, దివ్యాంగుల కోటా ఆరోగ్య పర మైన సమస్యలు ప్రాతిపదికన బదిలీ ప్రక్రియ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం బదిలీ ప్రక్రియ జరుగుతుంది. పొరపాట్లు, అక్రమాలకు తావులేకుండా పకడ్బంధీగా అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ చర్యలు తీసుకున్నారు. సోమవారం మొత్తం 720 మంది మహిళా పోలీసులు కౌన్సెలింగ్ లో పాల్గొనాలని జిల్లా పోలీసు కార్యాలయం నుండీ ఆహ్వానం పంపారు... ఇంకా కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతుంది.రాత్రి వేళ...మహిళా పోలీసులకు అల్పాహారం ఏర్పాటు చేయించారు. వారి వెంట వచ్చిన వారికి పాలు, బ్రెడ్డు, అరటిపండ్లు పంపిణీ చేశారు.

## పదవీ విరమణ పొందిన ఎస్సైకు ఘన సన్మానం



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 30:** పదవీ విరమణ పొందిన ఎస్ఐఎస్. జమీర్ సోమవారం నాడు ఎస్పీ ఆదేశాల మేరకు పత్తికొండ డీఎస్పీ, అర్బన్, రూరల్ సి.ఐలు, ఎస్ఐలు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పోలీసుశాఖలో చేరి సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమన్నారు. ఇతర శాఖల ఉద్యోగులు వేరు, పోలీసు ఉద్యోగం వేరని, కుటుంబ సభ్యులను వదిలి క్రమశిక్షణ, అంకిత భావంతో ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించారని తెలిపారు.

## మదనపల్లె బెంగళూరు బస్టాండులో పోలీసుల స్పెషల్ డ్రైవ్



**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 30:** మదనపల్లె బెంగళూరు బస్టాండులో అర్ధరాత్రి వరకు హెూటల్స్, దుకాణాలు నిర్వహించిన వారిపై పోలీసుల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి 10:30 దాటితే హెూటల్స్, దుకాణాలు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకొంటామని డిఎస్పీ మహీంద్రా మాస్ వార్నింగ్ ఇచ్చారు.అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో సోమవారం రాత్రి పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రాత్రి 10.30 దాటిన తర్వాత నడిపే హెూటల్లు, దుకాణాలపై చర్యలు తీసుకుంటున్నట్లు డిఎస్పీ మీడియాకు తెలిపారు. డి.ఎస్.పి మహీంద్రా మాట్లాడుతూ...జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో మదనపల్లిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.మదనపల్లిలో అసాంఘిక కార్యకలాపాల నివారనే ధ్యేయంగా పోలీసులు పని చేస్తున్నట్లు తెలిపారు. బెంగళూరు బస్టాండ్ కేంద్రంగా వాహనాల తనిఖీలు చేపట్టి రికార్డు లేని వాహనాలను గుర్తిసు_్తన్నట్లు పేర్కొన్నారు. అలాగే హెూటల్లు, దుకాణాల నిర్వహణను రాత్రి 10.30 గంటలకే నిలిపి వేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు డిఎస్పి మహేంద్ర తెలిపారు. నిబంధనలో ఎవరైనా పాటించకపోతే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ లో వన్ టౌన్ సిఐ ఎరిసాపల్లి తాలూకా సిఐ కళా వెంకటరమణ టూటౌన్ సిఐ రామచంద్ర, రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ, ఆయా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వెలుగు సంస్థలో ఘనంగా పసుపులేటి జన్మదిన వేడుకలు

**- దివ్యాంగులు, వృద్ధులకు అన్నవితరణ**
**- సేవాకార్యక్రమాల్లో భాగస్వామ్యం గొప్ప అదృష్టం**
**- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి**



**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 30:** అమ్మచెరువుమిటలో వెలుగు ప్రత్యేక సంస్థలో కురవంక సర్పంచ్ పసుపులేటి తనయుడు పసుపులేటి శశి కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వృద్ధులు, దివ్యాంగులైన చిన్నారుల సమ క్షంలో కేక్ కట్ చేసి శశి కుమారుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా చిన్నారులు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి సర్పంచుగా అటు ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ మరోవైపు సమాజ సేవా కార్యక్రమాలలో పసుపులేటి చలపతి తనవంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.నిత్యం ప్రజల్లో ఉంటూ,ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేస్తూ,పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగడం ప్రశంస నీయ మన్నారు. ఆయన కుమారుడు పసుపులేటి శశి కుమార్ జన్మదిన వేడుకలు వెలుగు సంస్థలు జరుపుకోవడం శుభ పరిణామమన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో పసుపులేటి శశికుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం పసుపులేటి చలపతి మాట్లాడుతూ తన కుమారుడు శశి కుమార్ జన్మదిన వేడుకలు వృద్ధులు, దివ్యాంగులైన చిన్నారులతో కలిసి జరుపుకోవడం చాలా సంతోష కరమన్నారు. ఇకమీదట మా కుటుంబంలోని వారి పుట్టినరోజు వేడుకలను వెలుగు సంస్థలో నిర్వహిస్తామని, భవిష్యత్తులో సమస్త అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.అలాగే తన కుమారుడుని అందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదిం చాలని,తనని ఎలాగైతే ప్రేమగా, ఆప్యాయంగా ప్రజలందరూ ఆదరిస్తున్నారో,తన కుమారుడిపై సైతం అదే ప్రేమ,ఆప్యాయతని అందించి ఆదరించాలని కోరారు.అదేవిధంగా వెలుగు సంస్థ ద్వారా దివ్యాంగులు,వృద్ధుల ఆలనా పాలనా చూస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.తన కుమారుడు పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్ లీనా కుమారి, పాత్రికేయులు శివారెడ్డి,వివి రాజు,నక్కింటి రవీంద్ర, రామశేషు, ఈశ్వర్ రెడ్డి, విజయ్,మణి కుమార్, ప్రణీత్,బీవైఎస్ పునీత్,ెడ్డి, చిరంజీవి, హరికృష్ణ, శశి, వినయ్, కార్తీక్, నాని, వెంకటేష్, సంతోష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర సంఘంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు

**- మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వర్రి సురేష్ కుమార్**



**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 30:** మదనపల్లి మున్సి పాలిటీలో నెలకొన్న సమస్యల పైన దసలవారీగా ఆందోళన కార్యక్రమానికి ఔట్సోర్సింగ్, డైలీ వేజెస్ కార్మికుల సమస్యల పైన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగింది. మదనపల్లి మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ కార్మికులకు కొంతమంది కీ.2006 నుంచి ఈపీఎఫ్ఓ( అమౌంట్) జామ కాలేదు, జాయినింగ్ డేట్స్ సక్రమంగా లేవు, ఈ సమస్యలు ఉన్న వారికి ఖాతాలోకి ఈపీఎఫ్ అమౌంట్ జమ అవలేదు, ఆ తరుణంలో మున్సిపల్ అధికారులకు ఎన్నోసార్లు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయండని అడుగుతున్న స్పందన లేదు, 2010, 2011 కు సంబంధించి ఈపీఎఫ్ కొంతమందికి మాత్రమే అమౌంట్ జమ ఉన్నది మిగతా వాళ్ళ డబ్బులు ఎక్కడికి పోతున్నాయి అని, మునిసిపల్ అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా మా దగ్గర రికార్డులు లేవు మాకు తెలియదు అంటూ అంటున్నారు ఈ డబ్బులుకి ఎవరు బాధ్యత వహిస్తారని కూడా ఈ సందర్భంగా అడుగుతా ఉన్నాం. డైలీ వేజెస్ కార్మికుల సంబంధించి అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి రాయచోటి, రాజంపేట, జిల్లాలో జీతాలు పడుతూఉంటే ఈ ఒక్క మదన పల్లిలో మాత్రమే ఆడిటర్ పేరు చెప్తూ కాలయాపన చేస్తున్నారు. ఆ కారణంగా కూడా దశలవారీగా ఆందోళన కార్యక్ర మానికి పిలుపునిస్తున్నాం.ఈ యొక్క కార్యక్రమం మంగళవారం ఉదయం మదనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆ తర్వాత భవిష్యత్ కార్యాచరణ బుధవారం ఉదయం రాయచోటిలో జిల్లా కలెక్టరేట్ కార్యా లయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ కార్య క్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్మికుల సమస్యల పైన పోరాటానికి దిగాల్సిందిగా కోరుతున్నాము ఈ యొక్క కార్యక్రమంలో నాగరాజు. పృథ్వీరాజ్. ఓబులేష్. లోకేష్. శ్రీనివాసులు. శంకర్ ప్రసాద్‌లో, శ్రీనాథ్. రేణుక. ఈశ్వరమ్మ పెట్టిన. అనురాధ. ప్రమీలమ్మ. శ్రీరాములు. సతీష్. శివలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ హయాంలోనే విద్యారంగం నాశనం

**- టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత**
**- ఈ సెట్ కౌన్సిలింగ్ పై జగన్ రెడ్డి ఎక్స్ ప్రకటన హాస్యాస్పదం**
**- టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్**




**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 30:** వైకాపా ప్రభుత్వ హయాంలోనే విద్యారంగం నాశనం అయ్యిందని, వైకాపా ప్రభుత్వ హయాంలో ఈసెట్ కౌన్సిలింగ్ సెప్టెంబర్ 2022, 2023లో ఆఖరికి కౌన్సిలింగ్ పూర్తి చేశారన్నారు. గతంలో ఎప్పుడు నిర్వహించారో పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుర్తులేదని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఎద్దేవా చేశారు. సోమవారం స్థానిక మదనపల్లె పార్లమెంట్ పార్టీ కార్యాలయం నందు ఆయన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్ తెలుగు యువత నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసెట్ కౌన్సిలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శనమని పోలి శివకుమార్ విమర్శి ంచారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారు గాడి దప్పిన విద్య వ్యవస్థను,చక్కదిద్దుతూ ఉద్యోగ కల్పన శక్తి వంచన లేకుండా ఆయన కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం వారికి తగదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అయాబ్,మదనపల్లె తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్, టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి రాజేష్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు కార్యదర్శి ఉమా శంకర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నిర్మల్ నాయక్,పరిటాల శశి కుమార్ లు పాల్గొన్నారు.


## మలేరియా నియంత్రణ మన చేతుల్లోనే ఉంది

**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 30:** మలేరియా నియంత్రణ మన చేతుల్లోనే ఉందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,సబ్ యూనిట్ అధికారి కలీలుల్లాఖాన్ అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలమేరకు మదనపల్లి రూరల్ బొమ్మనిచెర్వు పి. హెచ్. సి. పరిధిలోని కొత్తపల్లి 2,అంకిశెట్టిపల్లి గ్రామాలలో మలేరియా మాసోత్సవాలు ముగింపు సందర్భంగా ప్రజలకు, విద్యార్థుల కు మలేరియా జ్వరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించడం, రోజూ సాయంత్రం వేళ ఇళ్లలో పచ్చి వేపాకు పొగ వేయడం, సాయంత్రం వేళ ఇళ్లలో లైట్స్ వేసినపుడు తలుపులు, కిటికీలు ఒక అరగంట మూసి వేయడం, దోమతేరలు వాడటం, కిటికీలకు మెష్ కొట్టించుకోవడం, ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, కాలువలలో చెత్త వేయకుండా చూసుకోవడం వంటి ఖర్చు లేనటువంటి జాగ్రత్తలు పాటించడం వల్ల దోమల పెరుగుదలను నియంత్రణ చేసి తద్వారా జ్వరాల వ్యాప్తిని కట్టడి చేయవచ్చాన్నారు.

ఇందుకోసం ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా అవసరం అన్నారు.జ్వరాలు వచ్చిన యెడల ప్రజలు ఆర్. ఎమ్. పి లు, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా దగ్గరలోని హెల్త్ వెలనెస్ సెంటర్ లేదా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా బొమ్మనిచెర్వు పి. హెచ్.సికి వెళ్లాలని అన్నారు. డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు, టైఫాయిడ్ జ్వరాలకు సంబందించిన రక్త పరీక్షలు అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చేస్తారణి, వ్యాధి నిర్ధారణ ఐతే ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటుగా వారి ఏరియా లలో దోమల పెరుగుదల నివారణ,నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్. పి. హెచ్. ఈ. ఓ శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాసులు,హెచ్. ఎమ్. భారతి, సి హెచ్.ఓలు చాందిని, ఉషారాణి, ఏ. ఎన్. ఎమ్‌లు రెడ్డి సులోచన, సంధ్యారాణి, ఆశాకార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పంచాయతీ రాజ్ శాఖలో భారీగా వసూళ్లు



- ఉన్నతాధికారి ఉద్యోగ విరమణ పేరుతో టార్గెట్లు పెట్టి మరీ వసూళ్లు
- డీఈఈలకు రూ.10 వేలు, ఏఈల నుంచి రూ.5 వేలు చొప్పున వసూళ్లు
- చక్రం తిప్పిన ఓ డీ.ఈ.ఈ - భారీగా మెక్కేసినట్లు పీ.ఆర్.లో చర్చ..

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 30:** పంచాయతీరాజ్ శాఖ అనంతపురంలో పని చేసే కీలక అధికారి ఉద్యోగ విరమణ సందర్భంగా భారీ వసూళ్లకు తెరలేపాడు ఓ డీఈఈ. క్యాడర్ వారీగా టార్గెట్లు పెట్టి మరీ బలవంతపు వసూళ్లకు పాల్పడటంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సహజంగా ఏ ఉద్యోగి రిటైర్డ్ అయినా అందరూ తలా కొంత వేసుకుని గౌరవప్రదంగా సాగనంపడం ఆనవాయితీ. అది కూడా స్వచ్ఛందంగా తమకు తోచినంత ఇమ్మంటే ఎవరూ బాధపడరు. అయితే జిల్లా పరిషత్ కాంపౌండ్ లో ఉండే ఈఈ కార్యాలయంలో పనిచేసే ఓ డీఈ భారీగా వసూళ్లకు పాల్పడటం దుమారం రేపుతోంది. ముఖ్యంగా ఈఈ కార్యాలయ డీఈఈ ఒకరు పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేసి భారీగా నిక్కేసినట్లు శాఖ ఉద్యోగులు బహిరంగంగా ఆరోపించారు. టార్గెట్లు పెట్టి డబ్బు వసూలు చేసినా బాధపడటం లేదని, అయితే వసూలు చేసుకున్న డబ్బుల్లో భారీగా నొక్కడం ఏంటని నిలదీస్తున్నారు. ఈఈ కార్యాలయంలో అన్నీ తానై చక్రం తిప్పే సదరు డీఈఈ.. పనిలో శ్రద్ధలేకపోయినా.. ఇటువంటి కార్యక్రమాలు ఎప్పుడూ జరిగినా ముందుండి వసూళ్లు చేసుకోవడం సగానికి సగం జేబులో వేసుకోవడం అలవాటైపోయిందని శాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఏళ్ల తరబడి జిల్లాలో పాతుకుపోయి..క్షేత్రస్థాయి పర్యటనలు మరచి .. కాంట్రాక్టర్ల రక్తం తాగడం రుచి మరిగినట్లు విమర్శలు ఉన్నాయి. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల బదిలీల్లోనూ సదరు డీఈ బాగా వెనకేసుకున్నట్లు తోటి ఉద్యోగులే దుమ్మెత్తిపోస్తున్నారు.

# పేలిన రియాక్టర్

- పాశమైలారం చిగాచి కెమికల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం
- 40 మందికిపైగా ఆచూకీ లభించని వైనం
- శిథిలాల తొలగింపులో జాప్యం..
- కార్మికుల వివరాలు చెప్పని కంపెనీ ప్రతినిధులు
- బాధిత కుటుంబాల ఆందోళన

**హైదరాబాద్ - సూర్య వాస్తవం, జూన్ 30:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని చిగాచి కెమికల్ పరిశ్రమలో సోమవారం ఉదయం 9.30 గంటల సమయంలో కెమికల్ రియాక్టర్ పేలింది. దీంతో భారీ శబ్దం వచ్చి మంటలు ఎగసిపడ్డాయి. వీటి ధాటికి రియాక్టర్ పక్కన ఉన్న మూడు అంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మంటల్లో చిక్కుకుని కొందరు, కూలిన భవనం శిథిలాల కింద చిక్కుకుని మరికొందరు మరణించారు. 14 మంది మృతి చెందినట్లుగా సాయంత్రానికి నిర్ధారించారు. మంటల్లో చిక్కుకున్న వారిలో పలువురికి తీవ్ర స్థాయిలో గాయాలయ్యాయి. మరి కొందరు శిథిలాల కింద చిక్కుకున్నారు. వీరి ఆచూకీ ఇంకా తెలియలేదు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందన్న ఆందోళలు వ్యక్తమవుతున్నాయి. 40 మంది వరకు ఆచూకీ తెలవకపోవడంతో శిథిలాలను తొలగిస్తున్నారు. పరిశ్రమ కార్మికులు విధులు నిర్వహిస్తుండగా కెమికల్ రియాక్టర్ ఒక్కసారిగా పేలింది. చిగాచి కెమికల్ పరిశ్రమలో 150 మంది కార్మికులు పని చేస్తున్నారు. కెమికల్ తయారీ ప్రాసెస్‌లో భాగంగా కొందరు కార్మికులు రియాక్టర్ వద్ద పని చేస్తారు. చిగాచి కెమికల్స్ పరిశ్రమలోని రియాక్టర్ కాల పరిమితి తీరినదిగా చెబుతున్నారు. అదే విధంగా అనుభవంలేని అన్‌స్కిల్డ్ కార్మికుల్ని తక్కువ జీతాలతో పని చేయిస్తున్నారు. సోమవారం విధుల్లో ఉన్న కార్మికుల్లో ఒకరు ఇటీవల చేరిన వ్యక్తిగా చెబుతున్నారు. కాలం చెల్లిన రియాక్టర్‌ను ఆపరేట్ చేయడంలో అన్‌స్కిల్డ్ వ్యక్తుల్ని పెట్టడం వల్లనే రియాక్టర్ పేలి భారీ అగ్ని ప్రమాదం సంభవించిందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. పేలుళ్లలో తీవ్రంగా గాయపడిన వివిధ ప్రాంతాలకు చెందిన 13 మంది కార్మికులకు మాత్రం అంబులెన్స్‌ల ద్వారా మదీనగూడలోని ప్రణం అనే ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటలపై సీఎం ఆరా తీసి.. తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించారు. పాశమైలారం ఘటనా ప్రాంతాన్ని మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

**కష్టంగా మారిన మృత దేహాల గుర్తింపు**

మృతుల్లో ఎక్కువమంది స్థానికేతరులు కావడం, మంటల్లో తీవ్రంగా కాలిపోవడంతో గుర్తింపు ప్రక్రియ క్లిష్టంగామారింది. సాయంత్రానికి ముగ్గురినే గుర్తించినట్లు సమాచారం. ప్రమాదంలో చిక్కి గాయపడిన 37 మందిని మదీనగూడలోని ప్రణం ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతున్న వారిలో నగజిత్, రామ్‌సింగ్, సంజరుకుమార్, నాగర్ జిత్ తివారి (ఒడిశా), రాంరాజ్, గణేష్‌కుమార్, అభిషేక్ కుమార్, దేవ్‌చంద్, ధన్‌బీర్ కుమార్ దాస్ (బీహార్), రాజశేఖర్‌రెడ్డి (ఏపీ)కి చెందిన వారితో పాటు ఇంకొందరున్నారు. ప్రమాదం జరిగినప్పుడు డ్యూటీలో 110 మంది ఉండగా 40 మంది ఆచూకీ లభించకపోవడంతో శిథిలాలను తొలగిస్తున్నారు.

**శిథిలాల తొలగింపులో జాప్యం, వివరాలు చెప్పని కంపెనీ**

భారీ అగ్ని ప్రమాదం సంభవించడం వల్ల మూడు అంతస్తుల భవనం కుప్పకూలింది. భారీ కెమికల్ రియాక్టర్, షెడ్ తునాతునకలై చెల్లాచెదురైంది. మంటలు, దట్టమైన రసాయన వాయువుల వల్ల మొదట్లో సహాయక చర్యలకు ఇబ్బంది కలిగింది. 30 ఫైర్ ఇంజన్లు, 30 క్రేన్స్, జేసీబీల సహాయంతో శిథిలాలను తొలగిస్తున్నప్పటికీ అనుకున్న వేగంగా జరగట్లేదని కార్మికుల బంధువులు ఆందోళన చెందుతున్నారు. సహాయక చర్యల్ని జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, ఎస్పీ పంకజ్ పారితోష్, ఇతర పోలీస్ అధికారులు పర్యవేక్షించారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల బంధువులు కంపెనీకి చేరుకున్నారు. తమ వాళ్ల అచూకీ తెలవకపోవడంతో ఏం జరిగిందో, ఎవరెక్కడ ఉన్నారో వాటి వివరాలు చెప్పేందుకు కంపెనీ ప్రతినిధులు లేరు. ప్రమాద ప్రాంతమంతా బంధువుల రోదనలతో కన్నీటి పర్యంతంగా మారింది. సంగా రెడ్డిలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసినట్టు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వివరాల కోసం 08455-276155 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

**కాలం చెల్లిన రియాక్టర్, అన్‌స్కిల్డ్ లేబర్**

చికాచి కెమికల్ పరిశ్రమలకు చెందిన రియాక్టర్ కాల పరిమితి తీరినట్టుగా చెబుతున్నారు. ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో రియాక్టర్లను కాల పరిమితి తీరగానే మార్చుకోవాలి. అయితే రియాక్టర్లను మార్చాలంటే వాటి వ్యయం కోట్లల్లో ఉండటంతో పాటు భారీ సెట్టింగ్‌ను మార్పు చేయాలి. దాంతో కంపెనీ యజమానులు తమ లాభాల కోసం పాత రియాక్టర్లే ఉపయోగిస్తున్నారు. పైగా వాటిని తాత్కాలిక మరమ్మతులు చేయిస్తుంటారు. మరో పక్క రియాక్టర్ వద్ద పని చేయాలంటే సంబంధిత అనుభవమున్న స్కిల్డ్ వర్కర్లతోనే పని చేయించాల్సి ఉండగా చిగాచి యజమానులు మాత్రం 10 రోజుల క్రితం నియమించిన అన్‌స్కిల్డ్ కార్మికునితో పని చేయించినట్టు తెలుస్తోంది. రియాక్టర్ల వద్ద పని చేయాలంటే స్కిల్డ్ కార్మికులకు ఎక్కువ జీతభత్యాలివ్వాల్సి వస్తుందని తక్కువ జీతంతోనే అన్‌స్కిల్డ్ వలస కార్మికుల్ని పెట్టి పని చేయిస్తున్నారు. అందుకే రియాక్టర్ పేలిందని ప్రమాదం నుంచి బయటపడిన కార్మికులు వాపోయారు.

**ఇతర రాష్ట్రాల వారే ఎక్కువ**

ఇక్కడి పరిశ్రమల్లో ఇతర రాష్ట్రాలవారే ఎక్కువమంది పనిచేస్తున్నారు. యూపి, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, బెంగాల్ నుంచి ఎక్కువమంది పటాన్‌చెరులో ఉంటూ పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. చిగాచి పరిశ్రమలోనూ ఆయా రాష్ట్రాల వారే ఎక్కువమంది ఉన్నట్టు కార్మికులు చెబుతున్నారు. తమ వారిని చూపించాలని బాధిత కుటుంబ సభ్యులు పరిశ్రమ గేటు ఎదుట ఆందోళన చేశారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు.

# గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది

- గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నారాయణ తీవ్ర విమర్శలు
- మున్సిపల్ శాఖకు చెందిన రూ.3 వేల కోట్లు పక్కదారి పట్టించారని ఆరోపణ
- రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని వ్యాఖ్య
- నెల్లూరులో కాలువల పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి

**నెల్లూరు- సూర్య వాస్తవం, జూన్ 30**

గత వైసీపీ ప్రభుత్వం మున్సిపల్ శాఖకు చెందిన సుమారు రూ.3 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించిందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రూ.10 లక్షల కోట్ల అప్పులను ప్రజలపై మోపిందని ఆయన విమర్శించారు. సోమవారం నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అనుభవంతో రాష్ట్రంలో పరిస్థి తులు మళ్లీ గాడిన పడుతున్నాయని అన్నారు. "గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది. రూ.పది లక్షల కోట్ల అప్పు రాష్ట్రానికి మిగిల్చి వెళ్లింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు అనుభవంతో పరిస్థితులు గాడిన పడుతున్నాయి. వైసీపీ ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభిస్తున్నాం" అని ఆయన తెలిపారు. నెల్లూరు నగరంలో 6.7 కిలోమీటర్ల మేర ఉన్న కాలువల్లో పూడికతీత పనులు



ప్రారంభించామని, రాబోయే 15 రోజుల్లో ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించా లని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు సిద్ధం చేసిన వీఆర్ హైస్కూల్‌లో సోమవారం నుంచే తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పంచాయతీ కార్యదర్శి షేక్.ఖాదర్ మస్తాన్‌కి ఘన సన్మానం



**నాయుడుపేట - సూర్య వాస్తవం, జూన్ 30:**

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని శ్రీ ధనమల్లి పంచాయితీ కార్యదర్శులు పనిచేస్తున్న ఎస్.కె ఖాదర్ మస్తాన్ సోమవారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో ఎంపీడీవో గోవర్ధన్ ఆధ్వర్యంలో ఖాదర్ మస్తాన్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఖాదర్ మస్తాన్ పంచాయతీ కార్యదర్శిగా ఈ మండలంలో ఎక్కువ సంవత్సరాలుగా పనిచేయడం జరిగింది, ఆయన మండలంలో చేసిన ప్రతి పంచాయతీలో ప్రజలకు మంచి సేవను అందిస్తూ మంచి అనిపించుకుంటూ మంచిపేరు తెచ్చుకోవడం జరిగింది, రిటైర్మెంట్ అన్నది ప్రతిఒక్క ఉద్యోగికి తప్పదు, మనం సర్వీసులో ఉన్నంతకాలం ఉద్యోగానికి న్యాయం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవడమే గొప్పతనం ఆ గొప్పతనం ఖాదర్ మస్తాన్ మండలంలో దక్కించుకున్నారు, అనంతరం ఎంపీడీవో గోవర్ధన్ వారి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఖాదర్ మస్తాన్‌కు అతను సతీమణికి పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, పామంజి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి, ఆనేపూడి సర్పంచి మురళి రెడ్డి మండల నాయకులు కలిసి పంచాయతీ కార్యదర్శుకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శులు ముని రెడ్డి, రామయ్య, మధు, నేలపట్టు సర్పంచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటకు నూతన తహాశీల్దార్‌గా గోపీనాథ్ రెడ్డి



**పెళ్లకూరు - సూర్య వాస్తవం, జూన్ 30:** తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట తహాశీల్దార్‌గా గోపీనాథ్ రెడ్డి సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన సివిల్ సప్లై విభా గంలో డిప్యూటీ తహాశీల్దార్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం సూళ్లూరుపేట తహాశీల్దార్‌గా పనిచేస్తున్న నరసింహా రావు వెంకటగిరికి బదిలీ కావడంతో, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఉత్తర్వుల మేరకు గోపీనాథ్ రెడ్డికి ఈ నూతన బాధ్యతలు అప్పగించారు. అధికారుల సమక్షంలో ఆయన పదవిలోకి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి నిబద్ధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడమే తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

## గుంతకల్లులో వైసీపీ విస్తృతస్థాయి సమావేశం



**గుంతకల్లు - సూర్య వాస్తవం, జూన్ 30:** మాజీ ఎమ్మెల్యే వైయస్సార్సీపి సమన్వ యకర్త వై వెంకట్రామి రెడ్డి ఆధ్వర్యంలో నేడు అనగా జులై 1న మంగళవారం ఉదయం 10 గంటలకు పిఎంఆర్ కన్వెన్షన్ హాల్ కొనకొండ్ల రోడ్డు ఆర్టీసీ డిపో దగ్గర గుంతకల్ పట్టణంలో నిర్వహించబడునని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతిరెడ్డి మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డి, అనంతపురం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ వై శివరాం రెడ్డి ముఖ్య నాయకులు హాజరవుతున్నారని, కావున ఈ కార్యక్రమానికి పత్రికా విలేకరులు, మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై సమాచారం సేకరించుకోవలసిందిగా ఆహ్వానిస్తున్నామన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )